కుష్ఠు & బొల్లి

మా ఔషధములు ఇండియాలోనేగాక సింహళము, బర్మా, టాంగనీక (ఆఫ్రికా) మొదలగు తదితర దేశములందు ప్రఖ్యాతి గావించినవి. వేలాది రోగుల నుద్ధరించిన దేశీయ మొదటి కంపెనీ

నలభై, కేట్లాగు ఉచితము.

రెడ్డి అండ్ కో; (రిజిస్టర్డు) స్థాపితము: 1920

బ్రాంచి ఆఫీసు 3560 కింగ్సువే సికింద్రాబాదు.

H. O. గోపాలపురం, (వయా) తణుకు తూ. గోదావరి (జిల్లా).

సంపుటము 11, సంచిక 197 Reg H 45 Est. 1925.

గోలకొండపత్రిక

హైద్రాబాదు సోమవారము 12-8-1957 సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

సుహ్రావర్దీ సుభాషితాలు!

ఢాక్కా, ఆగస్టు 11, పాకిస్తాన్ ప్రధాని శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్దీ నేడిక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఇండియాపై దురాక్రమణ జరపాలనే భావం తమ కెంతమాత్రం లేదన్నారు. కాశ్మీర్ సమస్యపై నెహ్రూ ప్రపంచ అభిప్రాయాన్ని గమనించకుంటే ఆయన "అంతర్జాతీయ బాట్లా" కాగలదన్నారు. ఇటీవల ఇండో-పాక్ సంబంధాలు సన్నగిల్లినట్లు తనకు చెప్పబడుతున్నదనీ, బహుశా దానికి కారణము తనకు ముందున్న ప్రధానులకంటె కాశ్మీర్ సమస్య, కాలువ నీటి వివాదం గురించి తాను చాల గట్టిగా ప్రపంచ రాజ్యాలకు చెప్పడమే కావచ్చుననీ ఆయనన్నారు. ఇండియాతో శాంతియుతంగా జీవించ గోరుతున్నామన్నారు.

ఇమాం రాజధాని నిజ్వాకోట సుల్తాన్ సైనికుల కైవశం

రాజా బహద్దూర్ విగ్రహ ప్రతిష్ఠాపన

నారాయణగూడలో త్వరలో జరుగుతుందని జన్మదినోత్సవసభలో శ్రీ రంగారెడ్డి వెల్లడి

హైద్రాబాద్, ఆగస్టు 11

రాజా బహద్దూర్ వెంకట్ రామారెడ్డి జన్మదినోత్సవం నేడు నారాయణగూడ బాలికోన్నత పాఠశాల ఆవరణలో వైభవోపేతంగా జరిగింది. పలువురు అధికార, అనధికార ప్రముఖులు హాజరైనారు.



హోంమంత్రి శ్రీ కొండా వేంకటరంగారెడ్డి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ గొప్పవారి లో మూడురకాలవారున్నారనీ, అందు కొందరు పుట్టుకతోనే గొప్పవారు కాగా, మరికొందరిపై పెద్దరికం మోపబడుతుందనీ, కొందరు బౌన్నత్యాన్ని సాధిస్తారనీ వివరించారు. స్వర్గీయ వెంకట్ రామారెడ్డి ప్రజలకొరకై శ్రమించి ఖ్యాతిగాంచారు. సబ్ ఇన్స్పెక్టర్ నుండి ఆయన పోలీసుకమీషనర్ అయినారు. ఆ కాలంలో అతిచాల గొప్పవిషయం. సర్చిఖాస్‌లో స్పెషల్ ఆఫీసర్‌గా ఆయన రిటైరైనా నిజాం ఆయనను ఉద్యోగం నుండి వెళ్ళిపోనివ్వలేదు.

రాజాబహద్దూర్ విద్యా వ్యాప్తికి-ముఖ్యంగా స్త్రీ విద్యావ్యాప్తికి-చాల కృషి చేశారని హోంమంత్రి అన్నారు. 80 ఏండ్లక్రితం తెలుగుబోధనాభాషగా గల పాఠశాలలే కరువైనప్పుడాయన నారాయణగూడ బాలికలపాఠశాలను నెలకొల్పడం చాల గొప్ప విషయం. స్త్రీలకు ప్రత్యేక కళాశాల తెరవబడాలని ఆయన కాంక్షించేవారు. ఈ ఆశయం ఆయన జీవితకాలంలో నెరవేరకున్నా ఆయన అనుచరులు ఈ కృషిని కొనసాగించి రాజబహదూర్ వెంకట్రామా రెడ్డి కళాశాలను నెలకొల్పారు. వై.ఎం.సి.ఏ. నుండి లక్డీకాపూరాకు గల రోడ్డుకు కూడ రాజాబహద్దూర్ వెంకట్ రామారెడ్డి రోడ్డనిపేరు పెట్టారు. నారాయణగూడ క్రాస్‌రోడ్స్‌వద్ద ఆ మహనీయునివిగ్రహాన్ని నెలకొల్పడానికి సంకల్పించబడిందని హోంమంత్రి వెల్లడించారు.

నారాయణగూడలోని రాజాబహద్దూర్ వెంకట్రామారెడ్డి మహిళా కళాశాల లెక్చరర్ శ్రీమతి వి. ధర్మాంబ, నారాయణగూడ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయినులు శ్రీమతి లలితాదేవి, శ్రీమతి డి. శాంతాబాయి, నారాయణగూడ మహిళా కళాశాల లెక్చరర్ శ్రీ వెంకట్రామయ్య కూడ స్వర్గీయుని గుణగణాల్ని ప్రస్తుతిస్తూ ప్రసంగించారు.

ఈ జన్మదినోత్సవ సభకు అధ్యక్షత వహించిన జటోల్ రాజా సురభి వెంకట జగన్నాథరావు బహద్దూర్ నారాయణగూడాలో నెలకొల్పబడే స్వర్గీయ రాజాబహద్దూర్ విగ్రహ నిధికై రు. 2,000 ల విరాళాన్ని ప్రకటించారు.

వినోద కార్యక్రమంతో ఉత్సవం ముగిసింది. (ఎ. ఎన్. ఎస్.)

FOR FIRST CLASS DRY CLEANING Remember Fashions ELECTRIC DRY-CLEANERS

కేంద్రప్రభుత్వపు విద్యార్థి వేతనాలు

హైద్రాబాద్, ఆగస్టు 11

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, ఇతర వెనుకబడిన తరగతుల విద్యార్థులలో యోగ్యులైనవారు స్కూలు ఫైనలు తరువాత వృత్తికళాశాలలు, ఇతర సాంకేతిక సంస్థలలో చదువుకొనడానికి వీలుగా కేంద్రప్రభుత్వపు విద్యామంత్రిత్వశాఖ ప్రతిసంవత్సరము పెక్కు విద్యార్థి వేతనాలను ఇస్తున్నది. 1957-58 విద్యా సంవత్సరంలో కొత్తగా దరఖాస్తులు తీసుకొనడానికి 31-7-57 ఆఖరు తేదీగా నిర్ణయించబడింది.

ఆంధ్రప్రదేశ్‌లో ఇన్‌ఫ్లూయెంజా వ్యాప్తికారణంగా పెక్కుకళాశాలలు, సాంకేతిక సంస్థలు సకాలంలో తెరువబడలేదు. వాటిలో విద్యార్థుల్ని చేర్చుకొనడానికి కూడా చాలా ఆలస్యం జరిగింది. అందుచేత అర్హులకులాలకు చెందిన యోగ్యులైన విద్యార్థులు చాలామంది సకాలంలో తమ దరఖాస్తుల్ని పంపుకొనలేక పోయారు. రాష్ట్రప్రభుత్వం చేసిన విజ్ఞప్తి ననుసరించి కేంద్రప్రభుత్వపు విద్యామంత్రిత్వ, శాస్త్రీయ పరిశోధక శాఖ ప్రత్యేక సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పంపే దరఖాస్తుల్ని 17-8-57 వరకూ స్వీకరించడానికి అంగీకరించింది.

నేటికీ శాపాలు!

కేప్‌టౌన్, ఆగస్టు 11

మీకు మంత్రశక్తులపై నమ్మకముందా? అయితేదక్షిణాఫ్రికా పోలీసులు మీ నమ్మకాన్ని బలపరుస్తున్నారు.

ఒక ఆఫ్రికా స్త్రీని ఒక మంత్రగాడు "నువ్వు ఎక్కడికి వెళ్ళినా అగ్ని ప్రమాదాలు వెంటాడుతాయి" అని శపించాడట. నిజంగా అలాగే జరిగిందని పోలీసు నివేదిక పేర్కొంటున్నది.

ఆమె ఉంటుండే ప్రతియిల్లూ కాలిపోయేది. స్వంతంగా నిర్మించుకొన్న 8 గుడిసెలు కాలిపోగా ఆమె గనుల ప్రాంతానికి వెళ్ళింది. అక్కడ 18 యిండ్లు భస్మీపటలమైనవి. మరెక్కడా తనకు నిలువనీడ దొరకదనీ, పోలీసు క్యాంప్‌లో తాను సురక్షితంగా ఉండగలననీ ఆమె అనుకొన్నది. అయితే అదీ కాలిపోయింది. ఆ తరువాత ఆఫ్రికా పోలీసు రిక్రియేషన్ గదిలో ఆమెను ఉంచగా దానికీ అగ్ని ప్రమాదం సంభవించింది.

ఒక సారి గులాబాయోలో ఆమె ఇటికలు, ఇనుముతో మాత్రమే నిర్మించిన గుడిసెలో బట్టలు ఆరవేయగా అవి అంటుకొన్నవి. ఆ మంత్రగాడిని పోలీసులు అరెస్టు చేయడంతో ఈ అగ్ని ప్రమాదాలు నిలిచిపోయినవి. (నే ఫే)

16-8-57శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు రోజుగా ప్రకటించబడినందున హైద్రాబాదు మోతీగల్లీలోని పెన్‌షన్ చెల్లింపు కార్యాలయంలో ఆరోజు చెల్లించవలసిన పెన్షన్‌లు వచ్చే రా 19-8-57 న చెల్లించబడతాయి.

ఓమన్ విప్లవశక్తులు యింకనూ ఉత్తర నిజ్వాలో పోరాడుతున్న వైనం

అయినా యికలొంగిపోక తప్పని పరిస్థితి

బహరీన్, ఆగస్టు 11

ఇమామ్ విప్లవకారుల రాజధాని నిజ్వాకుగల దారిని అడ్డగించే ఫిర్కికోటన్ బ్రిటిష్ సైనిక సహాయంతో ముస్కాట్ సుల్తాన్ సేనలు నేటి ఉదయం స్వాధీనపర్చుకొన్నవి. ఇప్పుడిక వారు నిజ్వాను వశపర్చుకోడానికి ప్రయత్నిస్తున్నారు. నిజ్వా పతనం తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు ఓమన్ విప్లవ శక్తుల రాజధాని నిజ్వా కోటను ఆ తరువాత సుల్తాన్ సేనలు వశపర్చుకొన్నవి. అయినా ఇమాం నాయకత్వంలో నిజ్వాకు ఉత్తరాన విప్లవకారులు సమరం సాగిస్తున్నారు.

సుల్తాన్ సైన్యం మిషన్‌గన్‌కాల్పులతో ఫిర్కి కోటపై దాడిచేసినవి. ఆ తరువాత హుసార్డ్ సౌట్స్ కార్లతో సహా సైన్యం ఓమన్ ఇమాం రాజధాని నిజ్వాలోయగుండా పురోగమిస్తున్నవి. జెట్ యుద్ధ విమానాలు, హాకెర్ట్ బాంబర్లుకూడ సహాయపడిదాడికి చాలతోడ్పడినవని రాయల్ ఎయిర్ ఫోర్సు ప్రతినిధి అన్నారు.

బ్రిటిష్ బలపరిచే సుల్తాన్ సేనలు నిజ్వాను ముట్టడించి దానిని స్వాధీనపర్చుకోడంతో ఓమన్‌పై సుల్తాన్ పాలనను తాము గుర్తిస్తామని పట్టణంలోని పెద్దలు ప్రకటించారు. ఇక ఇమాం లొంగిపోక తప్పదని భావించబడుతున్నది.

ఇమామ్ ఘనిబ్ బిన్ అలీ అతనిసోదరుడు షేఖ్ బిన్ అలీ నిజ్వాకు ఉత్తరాన గల కొండలలో దాగియున్నట్లు తెలుస్తున్నది.

నిజ్వా లోబడిపోయిన విషయం సుల్తాన్ సర్వీసులో నున్న బ్రిటిష్ ఆఫీసర్ మేజర్ ఆస్టర్‌కోట్స్‌కు తెలుపబడింది.

అణుప్రయోగం వాయిదా

నెవడా, ఆగస్టు 11

అమెరికా వారి నెవడా అణుప్రయోగాల గ్రౌండ్‌లో నేటి ఉదయం జరుగవలసి ఉన్న అణుప్రయోగం వాతావరణ పరిస్థితులు సరిగాలేక వాయిదా వేయబడినట్లు తెలుస్తున్నది.

అమెరికా 1957 అణుప్రయోగాలలోని భాగమైన ఈ ప్రయోగం 150 మీటర్ ఎత్తు టవర్ నుండి జరగవలసి ఉండెను.

రైతు రక్షణకు శ్రీ ప్రకాశ సూచనలు

పెద్ద గడ్డిటోపీలు, కళ్ళద్దాలు, బూట్లు ధరించి పని చేయాలి

పూనా, ఆగస్టు 11

సూర్యకిరణాలు, బురద, మురికి నీరు నుండి భారత రైతుల్ని రక్షించేందుకై గడ్డి టోపీలు, నల్లద్దాల కండ్లకళ్ళు, జిగురుబూట్లు వారు ఉపయోగించేటట్లు చేయాలని బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

బొంబాయిరాష్ట్ర వ్యవసాయగోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ, గ్రామస్థులు ఎక్కువ పాలను ఉపయోగించనందున త్వరితంగా ముసలివారైపోతున్నారనీ, వారు చలికీ, వేడికీ లోనయి మరింతగా క్షీణిస్తున్నారనీ ఆయనన్నారు.

అస్సాంలో రైతులు ఎండనుండి రక్షించుకోడానికి పెద్ద గడ్డిటోపీలను ధరిస్తున్నారు. వాటిని మిగిలిన ప్రాంతాలకూ వ్యాప్తిపరచాలి. మన రైతులకు బురద అంటకుండా చేయడానికి ఒకవిధమైన పొడుగుబూట్లను కనిపెట్టాలి. ఎండరోజులలో పని చేసే రేచీకటిని తెచ్చుకొంటున్న రైతులు కండ్లకు రంగద్దాలను ధరించడంచాల ఉపయోగకరమనిగవర్నర్ అన్నారు.

దేశభక్తిపూరితమైన ఫిల్ముల ప్రదర్శన

ఆగస్టు 1, 16లలో దేశమంతటా

న్యూఢిల్లీ, ఆగస్టు 11

1857 ప్రథమ స్వాతంత్ర్య సమర శత వార్షికోత్సవాల సందర్భంలో దేశంలోని అన్ని సినిమా హాలులలో దేశభక్తిపూరితములైన సినీ మాలు, డాక్యుమెంటరీలు ప్రదర్శించబడుతాయి. ఢిల్లీ, కలకత్తా, బొంబాయి లాటి ముఖ్య కేంద్రాలలో పూర్తి నిడివి గల దేశభక్తిపూరితమైన ఫీచర్ ఫిల్ములు ప్రదర్శించబడుతాయి.

ఢిల్లీలో "ఝాన్సీరాణి", షహీద్, ఆజాద్ మత్, జాగృతి మున్నగు ఫిల్ములు ప్రదర్శించబడును. సమాచార శాఖ ఫిల్ముడివిజన్ వారు "స్వాతంత్ర్య యాత్ర" అనే రెండురీల్సుగల డాక్యుమెంటరిని ఆగస్టు 16 వ తేదీన విడుదల చేస్తారు.

కర్షక సంఘాల ఆవశ్యకత

'అధికాహారోత్పత్తికి దోహదం చేయును'

పూనా, ఆగస్టు 11

కర్షక సంఘాలు వ్యవసాయోత్పత్తిని హెచ్చించడంలోనూ, రైతుల జీవనస్థాయిని పెంపొందించడంలోనూ ప్రముఖ పాత్రను వహించగలవనీ, అందువలన వాటిని ప్రోత్సహించడం అవసరమనీ నేడిక్కడ జరిగిన వ్యవసాయ గోష్ఠిలో అభిప్రాయం వెలిబుచ్చబడింది.

బొంబాయి వ్యవసాయమంత్రి శ్రీ వసంతరావు నాయక్ అధ్యక్షతవహించారు. సాధ్యమైనంతగా చిన్న చిన్న ప్రాంతాలలోకూడ కర్షక సంఘాల్ని నెలకొల్పాలని గోష్ఠిలో భావించబడింది. అధికోత్పత్తి ఆవశ్యకతను చాలమంది రైతులు గ్రహించారని భావించబడింది.

ముఖ్యమంత్రిచే కాలరీలఆసుపత్రి సందర్శన

హైద్రాబాద్, ఆగస్టు 11

ప్రస్తుతం యిక్కడ గల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు కాలరీ ఆసుపత్రిని సందర్శించారు.

కోయిలిషన్ చర్చల వైఫల్యం

అవామీలీగ్, కృషక్ శ్రామిక పార్టీలమధ్య

ఢాక్కా, ఆగస్టు 11

అవామీలీగ్, కృషక్ శ్రామికపార్టీల మధ్య కోయిలిషన్ సంప్రతింపులు విఫలమైనవి.

కోయిలిషన్‌కై కృషక్ శ్రామిక పార్టీ విధించిన మూడు షరతులనూ అవామీలీగ్ ఆమోదించలేదట. ఆ షరతులివి: (1) తూర్పు పాకిస్థాన్ ముఖ్యమంత్రి పదవి కృషక్ శ్రామిక పార్టీవానికిరావాలి. (2) ప్రజారక్షణ చట్టాన్ని రద్దుచేయాలి (3) తూర్పు పాకిస్తాన్ నుండి తీసుకొనే కేంద్రమంత్రులలో కృషక్ శ్రామిక పార్టీకి కూడ అవామీలీగ్‌తోబాటు సమాన ప్రాతినిధ్య మివ్వాలి.

కృషక్ శ్రామిక పార్లమెంటరీ పార్టీ సమావేశం కోయిలిషన్‌పై డా॥ ఖాన్ సాహెబ్ నివేదికను పరిశీలించినది. ఆ తరువాత పార్టీ నాయకుడు అబుహుసేన్ సర్కార్ విలేఖరులతో ముచ్చటిస్తూ తూర్పు పాకిస్తాన్‌లో అవామీలీగ్‌తో పొత్తుకు తాము నిరాకరించామన్నాడు.

కాచపాత్రలలో ఆసియా చిత్రకళా ప్రదర్శనం

మద్రాసు, ఆగస్టు 11

ఆసియా కళా... పాశ్చాత్య కాచపాత్రశ్రామిక సిల్పి కౌశలం ఏకత్ర భాసించే ఆకర్షణీయమైన కళాప్రదర్శన మొకటి నిన్న మద్రాసు కన్నమేరా మ్యూజియంలో ప్రారంభమైంది.

గాజుపాత్రలలో చెక్కిన రకరకాల చిత్రాలతో కూడిన ఈ ప్రదర్శనాన్ని న్యూయార్క్ రాష్ట్రంలో కార్నింగ్‌లోని స్టూబెన్ గ్లాస్ కంపెనీవారు చేశారు. ఈ సంస్థ సమకాలిక చిత్రకారుల సహకారంతో సమకూర్చిన రమణీయాలంకారాలతోకూడిన గాజు గిన్నెలను తయారు చేస్తున్నది

ఈ కాచ పాత్రలపై చిత్రించడానికి అనువైన ప్రాచ్య కళాకారుల చిత్రాలను సేకరించుకొని రావడానికి గాను ఈ స్టూబెన్ కంపెనీ వారు న్యూయార్క్ పౌర గ్రంథాలయ ముఖ్యోద్యోగులలో ఒకరైన కార్ల్ కుప్‌ను నియోగించారు.

ఇనుము, ఉక్కులతో తయారుచేసే వస్తువులు

ఎగుమతుల పెంపుదలకు చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ఇనుము, ఉక్కు వస్తువుల ఉత్పత్తిదార్లకు ప్రత్యేక ఉక్కుకోటాలు కేటాయింపుల పథకాన్ని మరికొంత సడలించడానికి భారతప్రభుత్వం నిర్ణయించినదనీ, ఈ పథకం 1952 లో ఇనుము, ఉక్కువస్తువుల ఎగుమతులను పెంపొందించడానికి ప్రవేశ పెట్టబడినదనీ, ఇంజనీరింగు పరిశ్రమ యొక్క ప్రతినిధుల సూచనపై ఈ మినహాయింపులు చేయబడుతున్నవనీ, భారత ప్రభుత్వ ఉక్కు, గనులు, ఇంధనాల మంత్రిత్వ శాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది.

ఆ ప్రకటనలో యింకా యిలా వున్నది;

"ఎగుమతి చేయబడే ఇనుము, ఉక్కు వస్తువుల ఉత్పత్తిదార్లకు యీ క్రింది నిబంధనలకు లోబడి అదనపు ఉక్కు, ఇనుము కోటాలు మంజూరు చేయబడతాయి.

1. లోగడ ఎగుమతుల ఆధారంగా అదనపు ఉక్కు, ఇనుము, కోటాలను కోరే ఉత్పత్తిదారుడు ఏవస్తువుల ఉత్పత్తికి యీ అదనపుకోటాలుకోరాడో ఆ వస్తువులను తాను ఉత్పత్తిచేసి, ఎగుమతి చేస్తున్నట్లు లిఖిత పూర్వక సాక్ష్యాన్ని చూపాలి. ఈసందర్భంలో నేపాలుకు భారత దేశంలోని విదేశీ స్థావరాలకు ఎగుమతి చేసే వస్తువులు విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు పరిగణించబడదు. 2 ఉక్కు వస్తువుల విషయంలో ఎగుమతి ధర టన్ను వెయ్యి రూపాయలకు తక్కువ కాకుండాను, దుక్క ఇనుము వస్తువుల విషయంలో ఎగుమతి ధర టన్నుకు 600 రూపాయలకు తక్కువ కాకుండాను పుంజేవే అదనపు కోటాలు కేటాయించబడతాయి 3. క్రిందటి పారంలో ఎగుమతి చేయబడిన ఉక్కు, దుక్క ఇనుము వస్తువులలోని ఉక్కు, ఇనుము పాళ్ళకు సూటికి 133 1/3 వంతులు అదనపు యిప్పుడు కేటాయించబడతాయి. 4 నిలవల భర్తీని కోటా పర్మిషి కేటాయించబడిన ఎగుమతివ్యాపారికి సప్లయిదారులు మామూలుగా యిచ్చుతాయి.

ఎట్టి దురాక్రమణా సహించబడదు

కాశ్మీర్ విషయమై మీనన్ స్పష్టీకరణ



శ్రీనగర్, ఆగస్టు 11

కాశ్మీర్‌పై యికముందు ఎట్టి దురాక్రమణనూ భారత దేశము సహించదనీ, భారత భూభాగంపై జరిగిన ఎట్టి దురాక్రమణనైనా ఎట్టి ఆయుధయుద్ధం లేకుండానే భారత దేశం ప్రతిఘటిస్తుందనీ భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు ఇక్కడన్నారు.

"ఎక్కడా మనం ఒకరిపై దాడి చేయం. కాని, మనపై ఎవరైనా దాడి చేస్తే సహించం" అని ఆయన విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు. పాకిస్థాన్‌ను కాశ్మీర్ సమస్యకు వెళ్లి పొమ్మని చెప్పమని కోరుతూ పదేండ్లక్రితమే ఇండియా భద్రతా మండలిని కోరిందని ఆయనన్నారు. 'ఇది కాశ్మీర్ విషయమై ఇండియా కనీస చర్య [illegible]

రెండవదాడికి భయపడి పారిపోకండి!

కరాచీ, ఆగస్టు 11

ద్వితీయ అర్ధభాగంలో కాశ్మీర్ సమస్యపై భద్రతామండలి చర్చ జరుపుతుందని పాకిస్తాన్ ఆశిస్తున్నట్లు తెలుస్తున్నది. విదేశాంగమంత్రి ఫిరోజ్ ఖాన్ నూన్ నాయకత్వాన పాకిస్తాన్ ప్రతినిధివర్గం ఆగస్టు మూడో వారంలోనే న్యూయార్క్‌కు బయలుదేరి వెడుతుంది.

ఢిల్లీకి ఆంధ్ర చేనేత కాంగ్రెసు రాయబారం

నిడుబ్రోలు, ఆగస్టు 10

దక్షిణభారత పట్టెమార్పు చేనేత కాంగ్రెసు పక్షమున శ్రీ రామదండ రమాకాంతరావు నాయకత్వమున ఒక రాయబార వర్గం ఈ నెల 12 వ తేదీన ఢిల్లీకి బయలు దేరి వెళ్ళుచున్నది. ఇటీవల కొన్ని నెలలుగా పట్టెమార్పు వ్యాపారములో యేర్పడిన మాంద్యము ఫలితంగా ఎగుమతులు తగినంతగా లేక చేనేత పారిశ్రామికులు పేలకొలదిగ నిరుద్యోగులైనానా బాధలు అనుభవిస్తున్నారు. ఈ దుస్థితి నివారణకు తగు చర్యలు ప్రభుత్వం తీసుకలనోసిన అవసరాన్నిగూర్చి రాయబార వర్గము అచ్చట పరిశ్రమల మంత్రికి నివేదించగలదు. ఈరాయబారవర్గంలో శ్రీయుతులు ప్రగడ కోటయ్య, టి. రామకృష్ణ, ఇనుమర్తి వీరభద్రరావు, అక్కల కోటయ్య [illegible] ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఖనిజ సంపదలు

పరిశోధనకు త్వరలో స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ నెలకొల్పబడునని శ్రీ వి. బి. రాజు వెల్లడి

కొత్తగూడెం, ఆగస్టు 11

రాష్ట్రంలోని ఖనిజ సంపదల్ని గురించి పరిశోధించడానికి రాష్ట్ర ట్రేడింగ్ కార్పొరేషన్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామని ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడిక్కడ విలేఖరులకు తెలిపారు.

కొత్తగూడెంలో తక్కువ ఉష్ణోగ్రతగల కార్బన్ మరియు ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పాలనికూడ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ఆయనన్నారు.

ఈ సంవత్సరం రాష్ట్రంలో 35 కొత్త జాతీయ వికాస సేవా బ్లాకులు నెలకొల్పబడునని, మొత్తం రాష్ట్రానికి కేటాయించబడిన 447 బ్లాకులలో 303 ఆంధ్ర ప్రాంతంలోనూ, 134 తెలంగాణలోనూ నెలకొల్పబడునని ఆయనన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 150 బ్లాకులు పనిచేస్తున్నవి.

శ్రీ వి. బి. రాజు నిన్న యిక్కడ కాంగ్రెసు కార్యకర్తలసమావేశంలో ప్రసంగిస్తూ ఆరోగ్యకరమైన ట్రేడ్ యూనియనిజం కొరకు పనిచేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కొత్తగూడెం పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకటేశన్ సమావేశానికి అధ్యక్షత వహించారు. (ఈ సమావేశంలో ముఖ్యమంత్రిచేసిన ప్రసంగ వివరాలు వేరుగా యివ్వబడినవి.)

యువజన కాంగ్రెసు వక్తృత్వ పోటీలు

ఆర్ట్సు కాలేజీ, చాదర్ఘాట్ హైస్కూల్‌లకు బహుమతులు

హైద్రాబాద్, ఆగస్టు 11

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ యువజ నవారోత్సవాల సందర్భంగా నిన్న నారాయణ గూడ బాలికోన్నత పాఠశాలలో వక్తృత్వపోటీని ఏర్పాటు చేసింది. కళాశాల విభాగంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్సు కళాశాల, హైస్కూలు విభాగంలో చాదర్ఘాట్ ఉన్నత పాఠశాలకు ప్రథమ బహుమతులు లభించినవి.

శ్రీమతి సుజాతాదేవి అధ్యక్షత వహించారు. సుమారు 15 ఉన్నత పాఠశాలలు, 8 కళాశాలలు పోటీలో పాల్గొన్నవి. ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ కె. వెంకట్రామారెడ్డి ప్రతి ఏడూ ఈ పోటీలు జరుగుతాయని ముందుగా ప్రకటించారు.

రాజభవన్ వార్తలు

హైద్రాబాద్, ఆగస్టు 11

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేడు శ్రీ వెంకటేశ్వరవిశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ డా॥ గోవిందరాజులు నాయుడు, ఎ. కె. బాబూఖాన్, నసీరుద్దీన్ హష్మీలను కలుసుకొని మాట్లాడారు.

గవర్నర్, శ్రీమతి లలితా సాచార్‌తోకలసి అడ్వొకేట్ జనరల్ శ్రీ డి. నర్సరాజు కుమార్తెల వివాహ సందర్భంలో ఆంధ్ర యువతీ మండలి (బర్కత్‌పూరా)కు వెళ్ళివచ్చారు. గవర్నర్ దంపతులు నేడుబోటాన్లబ్‌కు కూడ వెళ్ళివచ్చారు.

సెప్టెంబర్ 23 నుండి కొత్త వినోద కార్యక్రమాలు

ఆలిండియా రేడియోలో ప్రారంభించడానికి కేంద్ర కార్యక్రమ సలహాసంఘ నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 11

ఆలిండియా రేడియో వచ్చే సెప్టెంబర్ 23 వ తేదీనుండి కొత్త వినోద కార్యక్రమాన్ని బ్రాడ్‌కాస్టు చేస్తుంది. లలిత సంగీతం, శాస్త్రీయ సంగీతం, స్వల్పకాలిక ప్రసంగాలు, ముఖ్యవార్తలు, జానపద గీతాలు, మహాపురుషుల జీవిత చరిత్రలు, కావ్యపఠనం, తదితర వినోదాంశాలు ఈ కార్యక్రమంలో ఉంటాయి.

కేంద్ర కార్యక్రమ సలహా సంఘం నిన్న సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి డా॥ బి. వి. కేస్కార్ అధ్యక్షతలో సమావేశమై పై వినోద కార్యక్రమ అంశాల్ని ఆమోదించడమేగాక ఎ. ఐ. ఆర్. సాధారణ ప్రసంగాల కాలపరిమితిని 15 నిముషాల నుండి 10 నిముషాలకు తగ్గించాలని కూడ నిర్ణయించినది.

మహాత్మాగాంధీపై రేడియో జీవిత చరిత్రను రూపొందించే ప్రతిపాదనను కమిటీ ప్రశంసించినది.

ఈ సమావేశానికి బ్రాడ్‌కాస్టింగ్ శాఖోద్యోగులేగాక శ్రీమతి అమ్ము స్వామినాథన్, పండిట్ బాలకృష్ణ శర్మ, ప్రొ॥ రాంధారి సింగ్ దినకర్, హోమి తలయార్‌ఖాన్, డా॥ మోతీచంద్ర, ప్రొ॥ వి. కె.ఎన్. మీనన్ కూడ హాజరైనారు.

భారతదేశ సాంఘిక, సాంస్కృతిక సమైక్యత – వివిధ ప్రాంతాలలోని ప్రాంతీయసంస్కృతి, వివిధ ప్రాంతాల సాంఘిక అలవాట్లు కళ, శిల్పం, సాహిత్యంలోని ఏకత్వం మున్నగు – అంశాలపై యికముందు అనేక ప్రసంగాల్ని బ్రాడ్‌కాస్టు చేయాలని కమిటీనిర్ణయించినది.

ఎ. ఐ. ఆర్. అనౌన్సర్లకు శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేకకోర్సుల్ని ఏర్పాటు చేయాలని కూడ నిర్ణయించబడింది.

ఆధునిక చిండ్రిల్లా

వారంరోజులలో కీర్తిగాంచిన అమెరికా బాలిక కథ

మూరెస్విల్లా (కరోలినా) ఆగస్టు 11

ఒక వారం రోజుల క్రితం ఉత్తర కరోలినాలోని కటవాబా నదీతీరాన మారుమూల ప్రదేశంలో చిన్న యింటిలో ఉంటుండే ఒకపొడవైన, నల్లటి శిరోజాలుగల బాలిక నేడు అమెరికాలో ఒక అందాల రాణిగా మారి అందరినీ ఆకర్షిస్తున్నది.

"మూరెస్విల్లా ట్రిబ్యూన్" పత్రిక సంపాదకుడు టామ్ మెక్ నైట్, ఫోటోగ్రాఫర్ ఫ్లెచర్ డేవిస్ కటవాబా నదీ హైడ్రో-ఎలక్ట్రిక్ శక్తిని పరిశీలించడానికి వెళ్ళగా ఆనదీతీరాన సరియైన బట్టలు లేకున్నా అందచందాలతో ప్రకాశిస్తున్న 16 ఏండ్ల దరోతీ బ్రౌన్ అనే బాలికను చూశారు. ఆ బాలిక ఫొటోతీసి తమపత్రికలో వేశారు. ఆ తరువాత అనేక అమెరికా పత్రికలు ఆమె ఫొటోను ప్రచురించాయి. దానితో ఆమెకు అనేక వేల మంది తమను వివాహం చేసుకోవలసిందిగా అభ్యర్థిస్తూ లేఖలు వ్రాశారు. ఫిల్ము నిర్మాతలు కూడ ఆమెను తీసుకోడానికి నిర్ణయించారు.

ప్రాథమిక చేనేత సహకార సంఘాల ఆర్థికఇబ్బందులు

హైదరాబాద్, ఆగస్టు 8

చేనేత కాంగ్రెస్ సభ్యుడు మండల రాజమల్లు ఒక పత్రికా ప్రకటనలో ఇలా తెలుపుచున్నారు:

తెలంగాణ ప్రాంతములోని చేనేత ప్రాథమిక సంఘాలకు రిబేటుదొరుకక భారీగా ఇబ్బందుల పాలుఅగుచూ నేటి క్లిష్ట పరిస్థితులలో నేత పారిశ్రామికులు వస్త్రాలు నేయుటకు నూలుమరియు నేత కూలి యివ్వలేని పరిస్థితులు ఏర్పడుచున్నవి. దాదాపు ఒక్కొక్క సంఘానికి రు.పదివేలరూపాయలనుండి రు. యాభై వేల రూ॥ వరకు గవర్నమెంటు నుండి రిబేటు దొరుకవలసి యున్నది. ఈవిధముగాదొరుకనిరిబేటు 1954 నుండి 1957 జూన్‌వరకు నాల్గు సంవత్సరములనుండి కొంత దొరికి రిదొరుకకపోవడంవల్ల సంఘాలుయింకా ఇబ్బందుల పాలు అగుచున్నవి. యిందులో రిబేటు చెల్లించేది డిశంబర్ ఆఖరువరకు తెలుపుతారు కాని లోపలి నెలలవి కొన్ని యుండవు. యున్నవి కూడా చెందవలసిన సంఘానికి అడ్రసులు పూర్తిగా వ్రాయక (ఎ.జి ఆఫీస్ ఆర్డర్సు) చెందడం లేదు. దాన్ని గూర్చి సంఘాలు మొరపెట్టుకొని ఎన్ని ఉత్తరాలు వ్రాసినా గవర్నమెంటువారు యింతవరకు దొరుకునట్లు చూడలేదు. పైగా డి. టి. ఓ. ఆఫీస్‌వారు చెక్కులు క్యాన్సల్ చేస్తాము అని వారుకూడా బెదిరించుచున్నారు. దీనిని బట్టి చూస్తే సంఘాలకు సహాయపడి డెవలప్ చేస్తారన్నది కల్లగాతోచుచున్నది. సంఘాల పెట్టుబడిమరియు గవర్నమెంటువారు ఇచ్చిన వర్కింగు క్యాపిటల్ కూడా పూర్తిగా రిబేటులోనే అగిపోయి సంఘాలయొక్క వ్యాపారము కొనసాగక పారిశ్రామికులకు పనులుకల్పించలేక పోవుచున్నవి. కావున గవర్నమెంటువారు సానుభూతితో రిబేటు తెలంగాణ ప్రాంత అన్ని ప్రాంథమిక సంఘాలకు రావలసియున్న 1957 జూన్ అంతంవరకు వెంటనే డిపార్టుమెంటు వారినుండి ఇప్పించినచో సంఘాలు ఏమైనబాగుపడగలవు. లేనిచో ఆర్థికఇబ్బందివల్ల నష్టాలకు గురి కావలసి వచ్చును.

డిపార్టుమెంటువారు ఇచ్చే రిబేటులో 1956 మార్చి ఆఖరులోపు బిల్లులు అందక పోయినవారు. అసలు రిబేటు స్టేట్ మెంట్లు కొన్నిగల్లంతు అయినట్లు తోచుచున్నది. ఈగల్లంతువల్లసంఘాలు నష్టపోవటకు ఇప్పించిన సౌకర్యము తక్షణమే ఇప్పించగలరు.

సంఘాలలో మెంబరుగా యున్న పారిశ్రామికులవద్ద మరియు మెంబరుగా లేని పారిశ్రామికుల వద్ద కూడా కొన్ని లక్షల విలువగల వస్త్రాలు నిలువలు గలవు. యిదికాక పారిశ్రామికులవద్దయున్న వస్త్రాలను సంఘానికి తెచ్చి మావస్త్రాలను ఖరీదు చేయండి అని వొత్తిడి కూడా చేయుచున్నారు, కాని సంఘాలలో డబ్బు నిలువ లేనందున ఖరీదు చేయక పోవడం వల్ల నేత పారిశ్రామికులు చాలా యిబ్బందుల పాలు అగుచూ 5/- రూపాయల చీరెను, విధిలేక 4/- రూపాయలకు బజారులో అమ్ముకొని తన నిత్యభత్యముకై సామగ్రి ఖరీదు చేసి తిరిగి నేయుటకు నూలు ఖరీదు చేయలేక నానాఇబ్బందులపాలు అవుచున్నాడు. కావున ఇట్టి దుర్భర పరిస్థితులలో పారిశ్రామికుల వద్దయున్న వస్త్రాలు మరియు ప్రాథమిక సంఘాలవద్ద నిలువయున్న వస్త్రాలు ఖరీదు చేసి విడుదలచేయుటకై హైద్రాబాదు కేంద్ర సంఘమునకు తక్షణమే గవర్నమెంటు (ఆంధ్ర ప్రదేశ్) వారు అప్పురూపకముగా డబ్బుయిచ్చి సహాయపడాలి. ఈ ప్రకారముగా యిచ్చినచో పారిశ్రామికులకు మేలు కలుగును. లేని ఎడల ఇంకా చేనేత పారిశ్రామికులు మరియు వారికుటుంబాలు కష్టాలకు లోనై ఈ నేతవృత్తిపై బ్రతుకలేక పరగ్రామములకు వలసలు వెళ్ళుటయో లేక చావడమే మేలు అనితలంచేపరిస్థితులు కనపడుచున్నవి. కాబట్టి పరిస్థితులు ప్రభుత్వమువారు శ్రద్ధతో పరిశీలించి సత్వరమే రిబేటు మరియు 1956-1957 అప్పులు (ఇన్వని సంఘాలకు) ఇప్పించి సంఘ వ్యవహారములు కుంటు పడకుండా చూడడమే నేటి ప్రజాప్రభుత్వముయొక్క కార్యతగా గుర్తించగోరుచున్నాము.

యిదికాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు చేనేతకు ప్రత్యేకమైన కొన్ని రకాలను కేటాయించడానికై కేంద్ర ప్రభుత్వము వారిని ఒప్పించి వెంటనే అమలువచ్చునట్లు చేయడం ఎంతో అవసరం. అలా చేయించిన రోజునే దేశములోని నేత పారిశ్రామికులు బాగు పడగలుగుతారు. అంతవరకు ఈ దారిద్ర్యమునుండి నేతపారిశ్రామికులు విముక్తి పొందలేకపోరు అనేది ప్రభుత్వమువారు గుర్తించాలి.



నాగపూరులోని జాతీయ అగ్నిమాపక సిబ్బంది శిక్షణ కళాశాల

స్వల్పాదాయ వర్గాల గృహనిర్మాణపథకం

గ్రాంటుల మంజూరుకు నిబంధనల సడలింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

భారత ప్రభుత్వ వర్కుస్, గృహ నిర్మాణం సప్లయిల మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్న స్వల్పాదాయ వర్గాల గృహ నిర్మాణ సహాయ పథకం క్రింద గ్రాంటుల మంజూరు నిబంధనలలో కొన్నింటిని భారత ప్రభుత్వం సడలించింది.

ఈ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు నిర్మించిన ఇండ్లను ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి అర్హత గలవారికి పూర్తిగా అమ్మడానికి లేక అద్దెకు కౌలుపద్ధతి క్రింద యివ్వడానికి లేక అద్దెకు యివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు, స్థానిక సంస్థలకు అధికారం యివ్వబడింది. అయితే, ఇది ఒక షరతుకు లోబడి వుండాలి. అమ్మడంగాని, అద్దెకు యివ్వడంగాని లాభనష్టాల కోసం కాకుండా వుండాలి. ఇట్టి ఇండ్లలో నూటికి 25 వంతులకు మించి రాష్ట్ర ప్రభుత్వాల సిబ్బందికి యివ్వరాదు. ఈ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వాలకు యివ్వబడిన మొత్తంలో కనీసం నూటికి 10 వంతులు స్వయముగా గృహాలను నిర్మించుకోదల్చిన వ్యక్తులకు రాష్ట్రప్రభుత్వాలు నేరుగాగాని, సహకార సంఘాల ద్వారాగాని పరపితీ చేయాలి.

విశ్వవిద్యాలయాలు, స్కూళ్ళు, కళాశాలలు, ఆస్పత్రులు, ధర్మసంస్థలు, నిర్మించిన ఇండ్లను తమ ఉద్యోగులకు అమ్మవచ్చును. లేక అద్దె కౌలుపద్ధతి క్రింద యివ్వవచ్చును. లేక అద్దెకు యివ్వవచ్చును. అయితే యిది లాభ, నష్టాల అపేక్షలేకుండా జరగాలి. ఈ విషయంలో సహకార సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యం వుంటుంది. స్థానిక సంస్థలకు కేటాయింపుల మొత్తం ఒక్కొక్క ఇంటికి యివ్వబడే గరిష్ఠ సహాయాలపైగల ఆంక్షలు తొలగించబడతాయి

పై నిబంధనల సడలింపువల్ల స్వల్పాదాయ వర్గాల గృహనిర్మాణ పథకాల సత్వర నిర్వహణకు రాష్ట్రప్రభుత్వాలకు తోడ్పడగలవనీ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఈ కార్యక్రమ లక్ష్యాన్ని సాధించడానికి అవకాశం ఏర్పడుతుందనీ భావించబడుతున్నది. ఈ లక్ష్యాలమేరకు ఈ పథకం క్రింద 68,000 ఇండ్లను నిర్మించవలసివున్నది. స్వయముగా గృహాలను నిర్మించుకోదల్చినవారు స్థలాల సేకరణలోను, స్థానిక సంస్థలచే ప్లానుల ఆమోదములోను, భవన నిర్మాణ పరికరాలను సేకరించడంలోను, ఋణాలు మంజూరు విషయంలోను అనేక యిబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసినందున ఈ సవరణలు చేయబడ్డాయి

దేవల్ ఝూమ్‌సింగ్‌లో వార్ధాపద్ధతి పాఠశాల

హైద్రాబాద్, ఆగస్టు 11

'ఇ' వార్డు కాంగ్రెసు కమిటీ సహాయ కార్యదర్శి శ్రీ దడవాయి కృష్ణమూర్తి యిలా వ్రాస్తున్నారు: మల్కాపురం కార్వాన్‌ల మధ్య దేవల్ ఝూమ్‌సింగ్‌లో వార్ధావిద్యా విధానము ప్రకారము ప్రాథమిక పాఠశాల గలదు. ఇట్టి విద్యా విధానము యొక్క ప్రాముఖ్యమును గుర్తించి పురప్రముఖులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు గట్టి ప్రయత్నముచేసి దీనిని మాధ్యమిక పాఠశాలగా రూపొందించియున్నారు. ఈ సంవత్సరము ఇందు రెండవ తరగతి ఏర్పరచబడినది. ఇక్కడ ప్రతి సంవత్సరము ఒక తరగతి చొప్పున 7 వ తరగతివరకు అభివృద్ధి చేయబడును.

గాంధీజీ సిద్ధాంతములపై ఏర్పరుపబడిన ఈ పాఠశాలయందు సాధారణముగా ఇతర పాఠశాలలో నేర్పు తెలుగు, ఇంగ్లీషు, హిందీ, లెక్కలు, సామాన్య శాస్త్రములేగాక పెక్కు సాంఘిక సాంస్కృతిక కార్యక్రమము నేర్పబడును. ఉదాహరణకు నూలు వడుకుట, కుట్టుపని, సంగీతము, బట్టలు నేయుట. వ్యవసాయము మొదలగునవి నేర్పబడును.

ఈ పాఠశాలయందు గత 5 సం॥ నుండి 80 శాతము విద్యార్థులు ఉత్తీర్ణులగుట, రిపబ్లిక్ దినోత్సవములందు అత్యధిక సంఖ్యలో బహుమతులు పొందుట, పాఠశాల అభివృద్ధికి నిదర్శనములు.

కావున విద్యార్థుల జీవితము సక్రమముగా నడుపుటకు, ఉజ్జ్వల భవిష్యత్తుకై ఆ ప్రాంత పిల్లలను ఈ పాఠశాలయందుచేర్పించి పాఠశాలఅభివృద్ధికి మరియు పిల్లల ఇట్టి వృత్తి విద్యావిధానమువల్ల లాభము పొందునట్లు చేయగలరని ఆశించుచున్నాము."

నిరశనదీక్షలో ఉన్న ఆర్యసమాజీయుని అరెస్టు

చండీఘర్, ఆగస్టు 11

స్థానిక ఆర్యసమాజ మందిరంలో ఆమరణ నిరశనదీక్షను బూనిన మహాత్మా ఆనందభిక్షు నేడు ఆత్మహత్య చేసుకొన ప్రయత్నిస్తున్నాడన్న అభియోగంపై అరెస్టు చేయబడినాడు.

నేటి ఉదయం పోలీసు బృందం ఈ మందిరానికి వచ్చి స్వామీజీని తమ కస్టడీలోనికి తీసుకొన్నది. ఈతను గత మంగళవారంనుండి నిరాహారదీక్షను బూనారు. పోలీసులు ఆర్యసమాజ మందిరాలపై దాడిచేసి వాని పవిత్రతను పోగొడుతున్నారని ఇట్టి చర్యను విరమించుకొననిది తమ దీక్షను విరమించబోమని తెలిపారు వీరు.

'విద్యుచ్ఛక్తి మెదడు'తో విశ్వ రహస్య పరిశీలన

వాషింగ్టన్, ఆగస్టు 11

అంతర్జాతీయ భూ భౌతిక పరిశోధనా ప్రణాళికలో ఒకభాగంగా భూమికి కృత్రిమోపగ్రహాలను సృష్టించేటప్పుడు ఆ రాకెట్లనుంచి సమాచారం సేకరించి పంపడానికిగాను ప్రత్యేకంగా తయారుచేసిన "విద్యుచ్ఛక్తి మెదడు" ను ఉపయోగించదలుచుకున్నట్టు అమెరికా నౌకాదళం వారు ప్రకటించారు. పెద్దపెద్ద లెక్కలను అతివేగంగాచేసి వేయగల కంప్యూటరు యంత్రాల పద్ధతిలో తయారు చేయబడిన ఈ "విద్యుచ్ఛక్తి లెక్క" శాస్త్రవేత్తల అనేక విధానాలై మెదడులను గడించుకు పెట్టగలదు రాకెట్టు పదిలిన 72 గంటలలో ఈ సమాచారం శాస్త్రవేత్తలకు అందుతుంది.

భారతదేశపు విదేశ వ్యాపారం

మేనెల వివరాలు

కలకత్తా, ఆగస్టు 11

భారతదేశం 1957 మే నెలలో భూమార్గాన సముద్రమార్గాన జరిపిన విదేశ వ్యాపారం వివరాలను కలకత్తాలోని వాణిజ్య సమాచార, గణాంక శాఖ ప్రకటించింది.

వ్యాపారం: (పాకిస్తాను మినహాయించుకుని) ఎగుమతులు- 52,51 లక్షల రూ. లు, తిరిగి ఎగుమతులు 29 లక్షల రూ. లు దిగుమతులు 65,41 లక్షల రూ. లు, మొత్తం వ్యాపారం 1,38,21 లక్షల రూ. లు.

ఖజానా వ్యాపారం: కరెన్సీనోట్ల ఎగుమతులు 8 లక్షల రూ. లు, నాణెములు (బంగారు నాణెములు కాక) 1 లక్ష రూ॥ లు బంగారం దిగుమతులు 3 లక్షల రూ. లు, కరెన్సీ నోట్లు 29 లక్షల రూ. లు.

ఈ నెలలో దిగుమతుల విలువకంటే ఎగుమతుల విలువ 32,64లక్షల రూపాయలు తక్కువ.

కాచిగూడా స్టేషన్ మాస్టర్ పట్టుబడి

నూరురూపాయలు లంచం తీసుకొంటుండగా

హైద్రాబాద్, ఆగస్టు 11

కాచిగూడా స్టేషన్ మాస్టర్ డి. మాణిక్యరావు విన్న ఉదయం నూరు రూపాయల లంచంతీసుకొనుచుండగా స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్ మెంటువారి చే పట్టుకొనబడినట్టు తెలుస్తున్నది, ఈతను తక్కింది ఉద్యోగినుండి యీ మొత్తాన్ని తీసుకుంటుండగా పట్టుకోబడినాడట. ఆతనివద్దలంచంతీసుకున్న రూపాయలు పట్టుబడినవి. ఈ కేసు ఇంకా దర్యాప్తులో ఉన్నది.

అణ్వస్త్ర నిషేధ రక్షా బంధనాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ఈమారు ఆగస్టు నెల మొదటి వారమంతా అణ్వస్త్ర ప్రయోగ వ్యతిరేక వారంగా భారతీయ మహిళల జాతీయ ఫెడరేషన్ నిర్వహించింది. మహిళలు నగరంలో అణ్వస్త్ర ప్రయోగ నిషేధపు రాఖీలను అమ్ముతున్నారు. మహిళల రాయబారవర్గం రేపు వెళ్ళి యీ అణ్వస్త్ర నిషేధ రక్షా బంధనాలను ప్రధానినెహ్రూకు కడతారు. ఢిల్లీలోని నాల్గు అగ్రరాజ్యాల రాయబారాధికారులకు ఇతర మహిళాసంస్థలకు యీప్రత్యేక రాఖీలు పంపబడుతున్నాయి.

పునరావాసశాఖను గురించి తీవ్ర విమర్శ

లోకసభలో అన్నిపక్షాలచే

న్యూఢిల్లీ, ఆగస్టు 11

లోకసభలో పునరావాసశాఖ పద్దులపై చర్చ సందర్భంగా అన్ని పక్షాల వారూ ప్రభుత్వం తూర్పు బెంగాల్ శరణార్థుల పునరావాసానికై స్కీములు అమలు జరుపడంలో సరైన ప్రణాళికాబద్ధ కృషి జరుగడం లేదని విమర్శించారు.

పశ్చిమ బెంగాల్ మినహాయించి మరెక్కడా ఉండడానికి తూర్పు బెంగాల్ శరణార్థులు అంగీకరించడం లేదనడం అసత్యమనీ బేసిక్ సౌకర్యాలు వారికి కల్పిస్తే వారెక్కడైనా జీవిస్తారనీ పలువురు తమ ప్రసంగాల్లో కోరారు.

సోమవారంనాడు చర్చ కొనసాగుతుంది.

నిజాం స్టేటు ఉద్యోగులు

కొందరి వేతనాల తగ్గింపుపై

నిజాంకు అపీల్

హైద్రాబాదు, ఆగస్టు 11

నిజాం స్టేటు ఉద్యోగుల సంఘం కార్యాలయక అధ్యక్షులు అమర్‌నాథ్ బర్మన్ జులై నెల నుండి దాదాపు 200 మంది ఉద్యోగులకు వేతనాలు తగ్గింపబడినవని తెలుపుతూ తిరిగి వీరి జీతాలను యథాప్రకారం మార్చాలని నిజాంకు ఒక అపీల్ చేశారు ఈ ఉద్యోగులు కింగ్ కోఠీలోను, ఎడెగార్డెన్స్‌లోను పనిచేస్తున్నవారు. నిజాం ఎస్టేటు యొక్క మిగతా ఉద్యోగుల వేతనాలన్నీ యథాప్రకారంగా ఉండగా వీరి వేతనాలను పురుషులవి రు. 4-4-0 స్త్రీలవి రు. 9-9-0 తగ్గించుట సమంజసము కాదని" తప్పుడు సలహాపై నిజాం ఇలాచేసి ఉంటారని తిరిగి వీరి వేతనాల యథాప్రకారం చేయాలని కోరారు.

ఆగస్టు 14 సాయంత్రం

7-30 గంటలకు రిజు హోటల్‌లో హైద్రాబాద్ రోటరీక్లబ్ సాంత్ర్యదినోత్సవ విందును జరుపుకొంటుంది, ఆంధ్రప్రదేశ్ హైకోర్టుప్రధానన్యాయమూర్తి కె. సుబ్బారావు గారు యీ విందులో స్వాతంత్ర్యమును గూర్చి ఉద్బోధిస్తారు.

1957-58 సంవత్సరానికి

ప్రభుత్వ వాణిజ్య కళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షునిగా విజయరాఘవన్ ఎన్నికయినాడు. మిగతా కార్యవర్గం కె. బాబూరావు ఉపాధ్యక్షుడు, ఎ. లక్ష్మణ్‌రావు కార్యదర్శి, జి. రంగనాథన్ రీడింగు రూం కార్యదర్శి, కోశాధికారి ముజఫరొద్దీన్.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల హెచ్చింపు

ఇప్పట్లో సంభవంకాదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి

కొత్తగూడెం, ఆగస్టు 11

సింగరేణి బొగ్గుగనులలో ఉత్పత్తిని అధికంచేయుటకై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రసహాయాన్ని కోరిందని గతరాత్రి యిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారు తెలిపారు. "దేశపు ఇతర భాగాల్లోగల బొగ్గుగనుల ఉత్పత్తితో పోల్చిచూస్తే సింగరేణిగనుల ఉత్పత్తి చాలా కొద్ది. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వం వీనిపై డబ్బు పెట్టుబడిని పెట్టే స్థితిలో లేదు. అందువలన కేంద్రాన్ని సహాయం కోరవలసి వచ్చింది."

అవసరవస్తువులు ఆహారధాన్యాల ధరలు పెరుగుచుండటాన్ని గూర్చి ప్రభుత్వం స్వయంగా ఆహార ధాన్యములను కొని సరఫరాచేయ ఉద్దేశిస్తున్నదని ప్రభుత్వంతో ప్రజలు సహకరించి ధరలు అదుపులోనికి తేవడంలో తోడ్పడగలరని తాము ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

వేతనాల హెచ్చింపును రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులు కోరుతుండటాన్ని పరిస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ అభివృద్ధి ప్రణాళికలకై యెక్కువ మొత్తాలను వ్యయపరచవలసి వస్తున్నదని ప్రస్తుతం ఉద్యోగుల వేతనాలను ఏమాత్రం హెచ్చించాలన్నా పన్నుల పెంచవలసిరాగలదని ప్రజలు ఎక్కువ పన్నులుచెల్లించడానికి సిద్ధంగాలేని అన్నారు. పరిస్థితులు అభివృద్ధిచెందిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు హెచ్చింపుకోర్కెను తాము పరిశీలింపగలమని అన్నారు.

భువనగిరి, ఆగస్టు 11

న్యాయశాఖ మరియు డెవలపుమెంటు మార్కెటు, సేలు టెక్సు బ్యాంకు అగ్రికల్చర్, టెలిఫోన్, మునిసిపల్, బార్ అసోసియేషన్ సంఘాలు మరియు హెల్తు పోలీసుశాఖల ఉద్యోగులు ట్రాన్సుఫర్ అవుతున్న ప్రధానోపాధ్యాయుని గౌరవార్థం విక్టరీ క్లబ్‌లో వీడుకోలు చేశారు. శ్రీ జడ్డిగారు ప్రధానోపాధ్యాయునికి పూలమాల వేసి సభికులకు హెడ్మాస్టర్ గురించి క్లుప్తంగా వివరించిరి.

గ్రామ అడవులలో లంబాడీల బాధ

జోగిపేట, ఆగస్టు 11

మనదేశములో లంబాడీలు అడవులలో నివసించు చుందురు. వీరు ఎల్లప్పుడు దొంగతనములు చేయడం; శాసన వ్యతిరేకంగా సారబట్టీలు పెట్టడము అడవులలో ఒంటరిగా తిరిగే వారికి అన్యాయములు కల్పించడం వీరి ముఖ్యవసులు. యిదే విధంగా ఆందోల్ తాలూకాలో గూడ లంబాడీలు నివసించే అనేక స్థలములు ఉండి వీరుగూడ పైవిధంగా అన్యాయాలు చేస్తుంటారు. వీరిలో కొంతమంది మాత్రమే మంచి నడవడి ఉన్నవారు అధికాధికులు ఇదేపనిలో నిమగ్నులై ఉంటారు. వీరినుండి గొఱ్ఱెలు అనేక కష్టములు పడుతున్నారు. గొఱ్ఱెల కాపరులు రాత్రింబవళ్ళు అడవులలో నివసించుచు గొఱ్ఱెలమందలను అడవులలోనే ఉంచుచు దీనజీవితం గడుపుతున్నారు. వీరు గ్రామంలో అందరికంటె వెనుకబడి అందరి కోపాగ్నికి గురియై గొఱ్ఱెల మేపటానికి పచ్చిక బయళ్ళు లేనందున అందరినుండి మాటలు, దెబ్బలు తినటమే గాక, పటేల్, పట్వారీలు, గిర్దావరులు చౌకీదారులు మొదలగు వారెందరికో ముడుపులు గొఱ్ఱెల రూపములో చెల్లించవలసి యుండును. యీ కష్టములు ఇట్లుండ "గోరుచుట్టుపై రోకలిపోట" న్నట్లు రాత్రిలలో పై లంబాడీలు గొఱ్ఱెలమందవద్దకు లాంతరుతో వెళ్ళి అమాయక సాధు జీవితము గడుపుచున్న గొల్లలను దౌర్జన్యంగా కొట్టి, తిట్టి, త్రాళ్లతో బంధించి పదులేగాదు వందలాది గొఱ్ఱెలను దొంగతనంగా తీసుకొని వెళ్ళుదురు. ఏమైన డబ్బు దగ్గరవుంటే కూడ దక్కకుండా చేసేవీరిచర్యలు అతిఘోరంగా ఉండును ఒకే ఒక వృత్తియైన ఉన్ని పరిశ్రమపైన మాత్రమే ఆధారపడే అగ్రగొల్లలకు పగలు పటేండ్ల బాధ, రాత్రి లంబాడీల బాధలకు గురియై రోజురోజుకూ ఆర్థికంగా క్షీణించుచున్నారు. కొన్ని నెలల క్రితం అక్కునిపల్లిలో 80 గొఱ్ఱెలను అపహరించిన లంబాడీలకు ఇంతవరకు తగిన శిక్ష దొరుకలేదు. వీరుచేసే చర్యలు రాత్రిలలో అడవులలో అవుటవలన సాక్ష్యములు దొరకడం అసంభవంగా పరిణమించును కాన ప్రభుత్వంవారు గొఱ్ఱెల మేపుటకు పచ్చిక బయళ్లు ఏర్పరచి ఉన్ని పరిశ్రమను పెంపొందించుటకు పగటిముడుపుల బాధను మరియు నిశాచరులయిన లంబాడీలనుపోలీసుశాఖవారు అదుపాజ్ఞలలోఉంచి వారిని గ్రామదరిదాపులలోఉంచైనా లేదా ఏ ఇతర కట్టుబాట్లుచేసి వీరగొల్లలను కాపాడవలెనని ప్రభుత్వం వారిని కోరనైనది

అరబిక్ భాషలో పరిశోధన

ఇరాక్ ప్రభుత్వం చే విద్యార్థి వేతనాల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11

1957-58 కాలంలో భారతీయులు ఇరాక్ సంస్థలలో, అరబిక్ భాషలో కానీ, ఇస్లామ్ సంస్కృతిలో గానీ పరిశోధనలు జరుపదలచినికి, ఇరాక్ ప్రభుత్వం రెండు విద్యార్థి వేతనాలు ఇస్తోంది అని ఇరాక్ ఒక అధికార ప్రకటన చేశారు. ఈవేతనం ఒకసంవత్సరానికి కాటుంటుంది. నెలకు80ఇరాకీదినార్లు (అంటే రు.40) ఇచ్చి ఇరాక్‌కు రానుపోను ఖర్చులు భరిస్తారు.

అభ్యర్థులు, అరబిక్ లేక ఇస్లాం సంస్కృతిలో మొదటి శ్రేణి మాస్టరు పట్టం పొంది ఉండాలి. 35 ఏళ్లలోపు వయస్సుండి బోధన లేక పరిశోధనలో మూడేళ్ల అనుభవం ఉండి ఉండాలి. దరఖాస్తు పత్రాలు, ఇతర వివరాలకు మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ సైంటిఫిక్ రిసెర్చి (స్కూలర్ షిప్స్ డివిజన్ ఎఫ్-18) న్యూఢిల్లీ అని రాయాలి. దరఖాస్తు గడువు తేది సెప్టెంబర్ 7.

1957 జులైలో చక్కెర ఉత్పత్తి

కొత్తఢిల్లీ, ఆగస్టు 11

1957 జులై ఆఖరువరకు దేశీ పంచదార ఉత్పత్తి 20.19 లక్షల టన్నులు. గత సంవత్సరపు ఇదేకాలంలో దేశీ పంచదారఉత్పత్తి 18 58లక్షలటన్నులు. ఇందు 15. 90 లక్షల టన్నులు విడుదలకు అనుమతింపబడినది. ఇక ఫ్యాక్టరీలలోగల పంచదార 9.5 లక్షల టన్నులు.

చేనేత పరిశ్రమ అభివృద్ధి

రాష్ట్రాలకు రు. 37 లక్షల గ్రాంట్లు, అప్పులు

కొత్తఢిల్లీ, ఆగస్టు 11

చేనేత పరిశ్రమ అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్కీముల అమలు పరుచుటకుగాను రు. 37 లక్షల గ్రాంట్లను, అప్పులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినది.

రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమ అభివృద్ధికి ఉద్దేశిస్తున్న స్కీములలో అర్ధకం గృహాల స్థాపన కొన్ని రకాల వస్త్రాల తయారుచేయు ఫ్యాక్టరీలలో చేనేత కార్మికులకు శిక్షణ, బొంబాయిలోని సహకార నూలు మిల్లు పెట్టుబడిలో భాగస్వామిత్వం, మధ్యప్రదేశ్‌లో ఆదివాసులకై ఉద్యోగ కల్పన కేంద్ర స్థాపన, చేనేత వస్త్ర విక్రయశాలల ఏర్పాటు మున్నగునవి కలవు

స్థాపించబోయే 16 రంగు అద్దకం గృహాలలో ఏడు మద్రాస్‌లోను 6 కేరళలోను ఏర్పరచబడుతాయి మధ్యప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్‌లలోని ప్రస్తుతపు అద్దకం గృహాలకు గూడా కొంత సహాయం ఇవ్వబడినది.

దక్షిణ భారతానికి పంచదార సరఫరా

రోజుకు 20 వేగనులకు అనుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలలోని ముఖ్యమైన పంచదార పండిణి కేంద్రాలలో నిలవలు తగ్గకుండా చేయడానికి, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలోని పంచదార ఫ్యాక్టరీల నుంచి పంచదార ఎక్కువ మొత్తంలో ఈ రాష్ట్రాలకు రవాణా చేయడానికి రోజుకు 20 వేగనులకు అనుమతి యివ్వబడింది. ఉత్తర భారత దేశంలోనుంచి దక్షిణ ప్రాంతానికి ప్రత్యేక రైళ్ళలో పంచదార రవాణా చేయడానికి భారతప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

దేశంలో వివిధ విటమిన్ల తయారీ

ప్రభుత్వంచే స్కీముల మంజూరి

కొత్తఢిల్లీ, ఆగస్టు 11

విటమిన్ల ఉత్పత్తికై వివిధ స్కీముల భారత ప్రభుత్వం అంగీకరించినది.

లెమెన్‌గ్రాస్ ఆయిల్‌తో 'ఏ' విటమిన్ తయారీకి ఇందు రెండు స్కీములు కలవు. ఇందు ఒకొక్క స్కీము రు. 50 లక్షలతో ఏటా 10 మిలియన్ మెగా యూనిట్ల విటమిన్‌ను ఉత్పత్తి చేయనది

గత రెండు సంవత్సరాలలో విటమిన్ ఎ అధికంగాకల పార్క్‌లివర్ ఆయిల్ ఉత్పత్తి రెండింతలుగా పెరిగినది. 1956 లో రు. 14.3 లక్షల విలువగల 59500 గ్యాలన్లు ఈ ఆయిల్ తయారయినది. 1955 లో 27158 గ్యాలన్లు ఈ నూనె ఉత్పత్తి చేయబడి ఉండెను. బొంబాయి, కొచ్చిన్, త్రివేంద్రమ్‌లలోని ప్రభుత్వ ఫ్యాక్టరీలలో ఈ నూనె తయారు చేయబడుచున్నది.

పరిశ్రమల అభివృద్ధి మరియు క్రమపరచు చట్టాన్ని అనుసరించి బి. 12 విటమిన్ ఉత్పత్తికై ఒక సంస్థకు లైసెన్సు ఇవ్వబడినది. ఏటా రు. 12 87 లక్షల విలువగల 1.2 టెజిల ఈ విటమిన్ తయారు చేయబడగలదు. వచ్చే మార్చి నెలలో ఈ ఫ్యాక్టరీ విటమిన్ బి-12 ఉత్పత్తిని ప్రారంభింపగలదు. బి-1, బి-2, బి-6, సి. డి. విటమిన్ ఉత్పత్తికి ఇంకొక సంస్థ అందచేసిన స్కీమును ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ విటమిన్లలో కొన్నింటిని ప్రభుత్వ యాజమాన్యంలోగల జాతీయ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ ఉత్పత్తి చేయదలుస్తున్నది.

ఇంకొక రెండు విటమిన్ల ఉత్పత్తికి మరో రెండు సంస్థలకు లైసెన్సులు ఇవ్వబడినవి, ఇవి నికోటినిక్ ఆసిడ్‌ను, ఎమైడ్‌ను ఏటా 15 లక్షల టన్నులవి ఉత్పత్తి చేయబడగలవు.

మూడు భాషలలో వక్తృత్వ పోటీలు

హైద్రాబాద్, ఆగస్టు 8

భారతస్వాతంత్ర్య సమర శతవార్షికోత్సవాల సందర్భంలో హైద్రాబాద్ నగర కాంగ్రెసు కమిటీ తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో వక్తృత్వ పోటీలను ఏర్పాటు చేస్తున్నది. నిజాం కళాశాల సాలార్‌జంగ్ హాలులో 12, 13 తేదీలలో యివి జరుగుతాయి సర్జెస్టు 1857నాటి స్వాతంత్ర్య సమరం ఈ పోటీకి తమ తమ విద్యార్థుల్ని పంపించవలసిందిగా అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్ కోరబడినారు. ఈ పోటీలో పాల్గొన గోరు విద్యార్థులు ఆగస్టు 9వ తేదీలోగా సుల్తాన్ బజార్‌లోగల హైద్రాబాదు నగర కాంగ్రెసు కార్యాలయంలో పేర్లను రిజిస్టర్ చేయించుకొనాలి.

ఆగస్టు 15వ తేది సాయంత్రం నగర కాంగ్రెసు సంఘం ఏర్పాటు చేసే బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి బహుమతుల పంపిణీ కావిస్తారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం

ఉపాధ్యక్ష స్థానానికి డాక్టర్ గోవిందరాజులు నాయుడు ఎన్నికయే అవకాశం

హైద్రాబాద్, ఆగస్టు 11

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ రిటైర్డు డైరెక్టర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి, వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవికి పోటీ చేయ ఉద్దేశాన్ని విరమించుకొన్నారు. ఈ స్థానానికి డాక్టరు గోవిందరాజులు నా

భవసార్‌వారి (రిజిస్టరుచేయబడిన)
జెమ్స్-రుజ్
గులాబి అయింట్‌మెంటు
భవసార్ కెమికల్ వర్క్స్.

స్టాకిస్టులు:
మెసర్స్: పటేల్ అండ్ కం॥ 149, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
" యల్. చిమన్‌లాల్ గంజ్, మహారాజ్, హైద్రాబాద్.

A. B. O. బ్రాండ్ స్టెయిన్‌లెస్ స్టీల్ మంచి పాత్రలు
మిక్కిలి సరసమైన ధరలు: హోల్ సేల్ ధరలకు
వెంటనే వ్రాయండి.
పసియన్ బైసికిల్ కాంపొనెంట్స్
స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు తయారు చేయువారు
161, యరవాడ- పూనా.

8 వ మహత్తర వారం
చందమామ వారి
* దొంగల్లో దొర *
(తెలుగు)
నటవర్గం: జమున, నాగేశ్వరరావు, గుమ్మడి, జి. వరలక్ష్మి, రేలంగి, హెలెన్ వగైరా.
సాగర్ అజంతా రాజరాజేశ్వరి
హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.
28-7-57 తే. మద్రాసులో నాగేశ్వరరావు వజ్రోత్సవ సందర్భమున తీయబడిన చలనచిత్రమును చూచుటకు మంచి తరుణము. ఈ వజ్రోత్సవమునకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మద్రాసు ముఖ్యమంత్రి ప్రధాన న్యాయమూర్తి రాజమన్నారు నిర్మాత డైరెక్టర్లు మరియు ప్రముఖ నటీనటబృందము పాల్గొని నట్టి ఈ చిత్రమును తప్పక చూడండి.
(m) నవయుగ రిలీజ్.

5 వ మహత్తర వారం
ఉమా పిక్చర్స్ సమర్పించు
" రాజపుత్రి రహస్యం "
తారాగణం: అంజలి, ఎస్ వరలక్ష్మి, ఎమ్. జి. రామచంద్రన్, కన్నాంబ, రేలంగి, యస్ యస్ కృష్ణన్, టి. ఎ. మధురం.
మినర్వా కమల్ మార్కండేయ
సికింద్రాబాదు హయిద్రాబాదు. వరంగల్
(Trupix) క మిరియా రిలీజ్.

బొంబాయి - ఢిల్లీ నగరములలో ప్రేక్షకుల మన్ననలనందుకొన్న మహత్తర చిత్రం.
15-8-57 నుండి గొప్ప విడుదల.
లైట్ & షేడ్స్
గేట్ వే ఆఫ్ ఇండియా

శా॥ మధుబాల, భారత్‌భూషణ్, ప్రదీప్‌కుమార్, జానివాకర్, చంద్రశేఖర్, సుందర్, టానివాకర్, ఓంప్రకాష్, భగవాన్,
నిర్మాత, దర్శకుడు. ఓంప్రకాష్. సంగీతం. మదన్ మోహన్.
జమ్‌ఖిండ్ మహల్ హైద్రాబాదు. 15 గురువారము నుండి 19 సోమవారము వరకు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
మినర్వా సికింద్రాబాద్. 15 గురు వారము నుండి 19 సోమవారము వరకు 3 ఆటలు: సా॥ 3-30, 6-30 మరియు 9-30 గం॥
" గేట్ వే ఆఫ్ ఇండియా " కార్యక్రమమును ప్రతిబుధవారము సా॥ 9-0 గం॥ ప్రతి ఆదివారము సా॥ 9-45 గం॥ కు రేడియో సిలోన్ ద్వారా వినండి. (హాస్ పిక్చర్స్ విడుదల) (Trupix)

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

12 ఆగస్టు సోమవారం

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 ఉపద్రష్ట కృష్ణమూర్తి, 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ధోండూశాస్త్రి కుస్తాపూర్‌కర్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥12-30సుగంసంగీత్(ఎ.రి)12-50 మ-వా, 1-00 సితార్ (భ), 1-10 గానమంజరి (భ), 1-50 తె-వా, 2-00 వాద్యగూంజార్ (భ), 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు. 2-40 వయొలిన్ (భ), 2-50 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, 3-20 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ఆంధ్రోని మాట్యాస్: ఘజల్, గీత్, 5-45 కర్ణాటక సంగీత పాఠం, 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ విశేషాలేమిటి? ప్రబోధగేయం, కుటీర పరిశ్రమలు: ఖద్దరు ప్రసంగము, గీతావళి (భ), మిరపసాగు ప్రసంగము, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ అంబర్ చరఖా రూపకము, 7-30 1857 స్వాతంత్ర్య సమరము, హైద్రాబాదు: మూడవదళ ప్రసంగం, 7-45 వి.అంకయ్య, 8-45గీతావళి:గంధంనరవయ్య, 9-00 ఆం-వా. 9-15 ఉ-వా, 9-30 1857 వీరసేనాని రూపకము 10-00 ధోండూశాస్త్రికుస్తాపూర్‌కర్ రాగి బరంత్ కేదార్: (ఆప్ తాళ్) తుమ్రి, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభోదయం, 6-35 ప్రసారవిశేషాలు, 6-40 భక్తి రంజని (ఎ.రి) 7-00 తె-వా, 7-15 ఉపద్రష్ట కృష్ణమూర్తి (హైదరాబాద్ నుండి రిలే), 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం. వా, 8-15 హిం- వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 1-00 శాస్త్రీయ సంగీతం (భ), 1-30 సుగమసంగీతం (ఎ.రి), 1-40 హిం- వా, 1-50 తె-వా, 2-00 వీణ : నిలయ విద్వాంసుడు, 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు, 2-40 వీణ : నిలయ విద్వాంసుడు, 2-50 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, 3-20 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి, 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? సహకారముతో ప్రబోధగేయం కుటీర పరిశ్రమలు : ఖద్దరు ప్రసంగము గీతావళి (భ) మిరపతోటల పెంపకము ప్రసంగము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము అంబర్ చర్ఖా రూపకము రచన నైనా. కె. రావు, 7-30 1857 స్వాతంత్ర్య సమరము, హైదరాబాద్ ; మూడవదళ ప్రసంగము (హైదరాబాద్ నుండి రిలే), 7-45 సుగమ సంగీతం (ఎ.రి), 8-00 రాగ రసము, 8-30 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి, 9-00 ఆం-వా, 9-15 ద్రావిడ భాషలు : సంస్కృత ప్రభావం (ఆంగ్లంలో ప్రసంగము), 9-30 వాద్యసంగీతం (భ), 9-45 నందనార్ చరిత్రం హరికథా కాలక్షేపం ముదపాక మల్లేశ్వర భాగవతర్ 10-30 ప్రసారసమాప్తి.

మహాత్మాగాంధీ కంచు విగ్రహావిష్కరణం

హైద్రాబాద్ ఆగస్టు 8

మహాత్మా గాంధీజీ పూర్తి సైజు కంచు విగ్రహానికి ఆగస్టు 15 వ తేదిన గుజ్జార్ పహాడ్‌వద్ద గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సాచార్ ప్రారంభోత్సవం చేస్తారని శ్రీ బుద్ధశిల్ప కళా సాధనాలయం తెలియ జేస్తున్నది. దీని కైనరు 18,000 ఖర్చును నిజాం మరియు హైద్రాబాద్ సాంస్కృతిక సంస్థ భరిస్తారు.

డిగ్రీషిప్పు తెలుగు టైపురైటరు

కొన్ని సందేహాలు

శ్రీ యస్. కె. జోషిగారు, హైదరాబాదు నగరములో 28 సంవత్సరములనుండి టైపురైటరు వర్కుషాపు మరియు స్కూలు నడిపించిన వేత్తలు. వీరు అన్ని రకముల టైపు మిషనుల సాంకేతిక పరిజ్ఞానము కలిగినవారు.

ఈ జులై 28 న "గోలకొండ" పత్రికలో క్రొత్త తెలుగు టైపురైటరును గురించి ఇచ్చిన వార్తను చాలా శ్రద్ధతో చదివినాను. దీనిని మదరాసులోని అమెరికా సమాచార కార్యాలయములో ఉద్యోగము చేయుచున్న శ్రీ మద్దాలి రాఘవ రామచంద్రరావుగారు తమ 10 సంవత్సరముల కృషి ఫలితంగా క్రొత్త మార్పులు తెలుగు టైపురైటరులో ప్రవేశపెట్టినట్లు తెలియుచున్నది.

ఈ టైపురైటరు యంత్రములో మూడు విశిష్టతలు ప్రవేశపెట్టినట్లు సదరు వ్యాసకర్త శ్రీ 'వార్క్ చెరియన్'గారు వ్రాసినారు.

1. సాధారణముగా తెలుగు వ్రాతలో నూటికి 40 శాతంగా వచ్చే తలకట్టుతో గూడా చేర్చిన హల్లులను తయారుచేసి యంత్రములో అమర్చినారని,

2. చిన్నమాంబా టైపురైటరులో ఉన్న 20 కెడ్‌కీలను, 9 వరకు తగ్గించినారని.

3 డిగ్రీ షిప్టు ఒకటి అమర్చి ఈ పద్ధతివల్ల సంయుక్తాక్షరములనుచేతితో సిలెండరు త్రిప్పకుండగనే పై అక్షరాన్ని దాని గ్రిందకు వచ్చే వత్తుగా టైపు చేయడం. అంటే తలకట్టు మినహా '1, ఢ, డ' వత్తు అక్షరాలను విడి విడిగా తీర్చాటు చేయనక్కర లేదు. ఈ డిగ్రీ షిప్టు నొక్కి తలకట్టు మినహాయించిన అక్షరాన్ని కొట్టి తరువాత ప్రధానాక్షరము కొడితే క్యారేజీ వెనక్కు నడిపే పని లేకుండానే 'ద్ద' 'ర్ద' వగైరా టైపు చేయవచ్చుననీ, ఈ విధంగా కొన్ని అక్షరాలు తగ్గించినందువల్ల పంక్తుయే పను మార్కుబుందుటకు వీలైనదని వ్రాసినారు.

శ్రీ చెరియన్‌గారు వ్రాసిన తమ వ్యాసము టైపురైటరు పరిజ్ఞానము కలిగినవారికి చక్కగా అర్థం కాకపెక్కు సంశయములు కలిగించుచున్నది. శ్రీ చెరియన్‌గారైనా లేక శ్రీ రామచంద్రరావుగారైనా దిగువ సందేహాలకు తగినన్ని వివరాలతో సమాధానములను పత్రికా ముఖమున ప్రకటించినచో ఆంధ్ర లోకమునకు ఉపకారము చేసిన వారగుదురని వినయపూర్వకముగా మనవి చేయుచున్నాను.

1. తెలుగులో 36 హల్లులు గలవు. అందులో 27 హల్లులు తలకట్టులు కలవి. ఈ 27 అక్షరములు తలకట్టులు కలిగినవి కొన్ని, 27 తలకట్టులు లేనివి కొన్ని, గుడి, ఏత్వము, ఓత్వముల నిచ్చుటకొరకై అ 27 ద్విత్వములకు వచ్చునవి కొన్ని ఇన్ని అక్షరములు ఆ కీబోర్డులో నున్నవా?

2. పై వ్రాయబడిన అక్షరాలన్నియు క్రింది భాగములోనే యుండిన కీబోర్డులో వాటి అన్నింటికిని స్థానములున్నవా?

3. ప్రస్తుతము 46 కీలకంటెమించిన మిషనులు తయారు చేయుట లేదు. మరి వీరి క్రొత్త యంత్రము కొరకై ప్రత్యేక మిషను చేయించవలసి వచ్చునా?

4. పై అక్షరాలు గలిగినకీలన్నియు "టైపు కీ"లేనా?

5. ఉదాహరణకు గ్ద, ను కొట్టవలయునం టే మొదట డిగ్రీ షిప్టు నొక్కి తలకట్టులేని దకారమునుకొట్టవలయునన్నారు. మధ్యనపలే ప్రమాణములో బారునకు అమర్చబడిన అక్షరము సిలెండరు త్రిప్పకుండగానే డిగ్రీషిప్టు నొక్కినంతనే సంయుక్తాక్షరము వలె పూర్తి ఆకారముతో అక్షరపు అడుగు భాగమున రూపించునా?

6. తలకట్టు మినహా ఇతరగుర్తులు, ఉ:- గుడి, ఏత్వము, ఓత్వములు వచ్చుటకై హల్లు అక్షరములు ప్రత్యేదపరచినపుడు ఉ- 'ద' కారము లైఫ్ కీలోనే యుండినపుడు క్యారేజీ కదలిపోదా? అప్పుడు బ్యాక్ స్పేస్ ఇచ్చు అవసర ముండదా? సీదప తలకట్టు కలిగిన "గ" కారము కొట్టిన యెడల వ్రాసేపద్ధతికి వ్యతిరేకము కాదా?

వీటి స్టోకులను తెక్కపెట్టిన డిగ్రీ షిప్టు ఒకటి, తలకట్టులేని "ద" కారమును నొక్కుట రెండు, ఇట్టి "ద" కారము జరిగిపోయిన దానిని వెనుకకు తెచ్చుటకై బ్యాకుస్పేసు నొక్కడం మూడవది. తరువాత తలకట్టు కలిగిన 'గ' కారము నొక్కడం నాలుగవది. ఈ అక్షరమే ఇతరమిషనులందు ఎక్కువ దెక్కువ మూడు స్టోకులలో తయారగును. ఇట్టి కీబోర్డులో సంయుక్తాక్షరములు వచ్చినపుడు ఇన్ని ఇబ్బందులకు తావివ్వకుండునా?

7. దకారము కెడ్‌కీలోనే యుండిన మధ్యభాగములో పడునపుడు అట్టి తలకట్టులేని అక్షరములకు ఇతర గుర్తులు గుడి, ఏత్వము మొదలైనవి వచ్చునపుడు స్పేసు ఇవ్వవలసియుండునా?

8. తలకట్టు ప్రత్యేకపరచిన అక్షరములు ఉండినపుడు 'య' కారమును గూర్చి తలకట్టు కలిగిన కొమ్ము 'ర' ప్రత్యేక పరచినారా? అపుడు ఈ కీబోర్డులో వ కారమునకు వచ్చు పెద్ద కొమ్ము 'ల'తో సహా మూడు కొమ్ములుండవలసినదేనా?

9. తలకట్టున్న అక్షరములు ప్రత్యేక పరచినపుడు తెలుగులో సమరూపం కలిగిన అన్ని అక్షరాలు ద్విత్వముగా క్రిందికి రావు, ఉ, చ, న, ప, బ, మ, య, ర, వ, క, స, వీటి ద్విత్వ రూపములు వేరై అవి ప్రక్కన వచ్చును. అప్పుడు 'చ' కారము తలకట్టు కలిగినది ఒకటి, తలకట్టు లేనిది మరొకటి. ప్రక్క వచ్చిపడునది మూడవది. ఈవిధముగా పై అక్షరము నకు మూడేసి రూపము లుండిన యంత్ర భాగములో ఏమి సౌకర్యములు ఏవిధముగా కలిగించవైనది?

10 ప్రక్కన పడుచుండు ద్విత్వములు తొలగించి క్రిందపడునట్లు ఏర్పాటు చేసియున్నారా? అట్లు చేయుటలో 'చ' అక్షరము క్రిందనే తలకట్టులేని 'ఎ' కారము ఇచ్చిన యడల ఇతరమైన మ, య, ర, ల నుగూర్చి ఏమి చేసినారు.

11. పై విషయములే శ్రీ రామచంద్రరావుగారి మిషనులో ఉంటే అది తెలుగు భాష లిపినే సంస్కరించుట కాదా?

ఈ సంశయములు నావే కాదు. తెలుగు టైపు తెలిసినవారందరికీ కలుగవలసినవి. ఈ సంశయాలకు వివరమైన సమాధానాన్ని కోరుతున్నాము.

శ్రీ ఎస్. కె. జోషి

ఉపన్యాసాలు

గుజ్జా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941
(కల్దారు రేట్లు)
హైద్రాబాదు, ఆగస్టు 9

120 శేర్ల పల్లా ఒక్కంటికి.		
దొడ్డుబియ్యం	54-0-0	59-0-0
నెంబర్లు కొ॥	57-0-0	60-0-0
సాంబర్లు కొ॥	67-0-0	71-0-0
నూకలు	35-0-0	44-0-0
వరంగల్ సాం॥కొ॥	70-0-0	78-0-0
కందులు పెద్దవి	45-0-0	46-0-0
కందులుచిన్నవి		48-8-0
మినుములు		
సెనగలు		48-8-0
శెల్లం	36-0-0	47-0-0
శెల్లజొన్నలు	47-0-0	50-8-0
పచ్చజొన్నలు		47-0-0
మిరపకాయలు	80-0-0	150-0-0
పసుపు	30-0-0	44-0-0
పుల్లిగడ్డ కొ॥	32-0-0	36-0-0
చింతపండు కొ॥	28-0-0	38-0-0
తెల్లనువ్వులు	100-0-0	115-0-0
బోధన్‌శక్కర (సం॥కి)		
పెద్దకండిపప్పు	63-0-0	65-0-0
చిన్నకండిపప్పు	59-0-0	61-0-0
సెనగపప్పు	53-0-0	55-0-0
పెసరపప్పు	64-0-0	68-0-0
మినుపపప్పు	85-0-0	88-0-0
లంకపిండి	53-0-0	55-0-0
అముదాలు		
12 శేర్ల మణుగు		
అల్లం	1-4-0	1-8-0
యెల్లిగడ్డ	4-0-0	7-8-0
పల్కునూనె		
ఆలుగడ్డ		5-4-0
40 శేర్ల మణుగు		
నెయ్యి	120-0-0	145-0-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

సంక్షేమ సంస్థలకు ఆర్థిక సహాయం

కేంద్ర సంఘంచే రు. 9 లక్షల మంజూరు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర సాంఘిక-సంక్షేమ సంఘ సమావేశంలో, 494 స్వచ్ఛంద సాంఘిక సంక్షేమ సంస్థలకు రు. 8,97,315 మంజూరు చేశారు.

ఈ సహాయం పొందే సంస్థలను నాలుగు తరగతులుగా విభజించారు. మొదటి మూడు తరగతులు, మిగతా ద్వితీయ ప్రణాళికా కాలానికి సహాయం పొందుతాయి. నాలుగో తరగతికి ఏటేటా సహాయం ఇస్తారు. మొదటి తరగతిలో 6 సంస్థలకు రు. 1,60,000 మూడవ తరగతిలో 21 సంస్థలకు రు. 2,94,000 కేటాయించారు. వీటిలో ఆంధ్రప్రదేశ్‌లో 4 సంస్థలు సహాయం పొందుతాయి. నాల్గవ తరగతిలో 408 సంస్థలకు మొత్తం రు. 4,42,715 కేటాయించారు. ఈ 408లో 28 ఆంధ్రప్రదేశ్‌లోనివి.

సోఫ్టకం వ్యాధి

వరంగల్ జిల్లాలో తీవ్రత

(స్వ. వి)

వరంగల్లు, ఆగస్టు 11

వరంగల్లు తాలూకాలో "సోఫ్టకము" వ్యాధి తీవ్రంగా యున్నట్లు ఇచ్చటికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. వరంగల్లుకు దాదాపు 12 మైళ్ళ దూరంలోగల "సంఘం" గ్రామంలో "సోఫ్టకం" వలన ఇంత వరకు ముగ్గురు చనిపోయినారు. ఆ గ్రామంలో ప్రతి గృహంలో సోఫ్టకం వ్యాధి కలదు.

ఈ సోఫ్టకం తదితర అంటువ్యాధులు గురించి జిల్లా ఆరోగ్య శాఖాధికారులు తగుచర్యలు గైకొంటున్నట్లు కానరావటంలేదు. ఇందుకు కారణంగా "కొందరు కార్యకర్తలు సోఫ్టకం ఫలాని గ్రామంలో యున్నదని జిల్లా ఆరోగ్య శాఖాధికారులకు తెల్పినా ఏమి చర్యలు గైకొనబడలేదట. దోమలు గూడా విపరీతంగా వ్యాప్తి చెందుతున్నందున "మలేరియా" వ్యాధి ఎక్కువగా యున్నది.

జోగిపేటకోర్టు వ్యవహారములు

(స్వ. వి.)

జోగిపేట, ఆగస్టు 11

అందోల్ తాలూకాలో ముఖ్యపట్టణమైన జోగిపేట కోర్టు వ్యవహారములు చాల మందకొడితనంగా నడుస్తూవున్నవి. చిన్నచిన్న వ్యవహారాల కేసులలో సహితం సంవత్సరాలు గడుస్తున్నవి. ప్రస్తుతం ఈ అదాలతులో అబ్కారి; మరియు పోలీస్ మరియు ప్రజలకేసు సుమారు 180వున్నవి ఇందువల్ల కేసులలో మ్రగ్గుచున్న ప్రజలు చాల విసుగు చెందుచున్నారు. ఇట్టి పరిస్థితిని గూర్చి శ్రీ బస్వ మాణయ్య ఎం.ఎల్.ఎ. గారు ఒక మెమొరాండంను న్యాయశాఖామాత్యులు శ్రీ గ్రంథి వెంకటరెడ్డి నాయుడు గారికి సమర్పించారు.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి
చంద్రయ్య దుకాణం
సిద్దంబర్ బజార్.
హైద్రాబాద్, ఆగస్టు 9

బంగారం	106-8-0
ఆర్నోక్ పీస్‌లు	107-0-0
సవరను	71-8-0
వెండిటు- 100 తే	181-0-0
వెండిటు - 1 తే	1-13-8

15-8-57 గురువారము నుండి విడుదల
(సాహసోపేతమైన అద్భుత చిత్రం)
AVM PRODUCTIONS
హం పంఛి - ఏక్ - దల్కే
(హిందీ)

ప్రభాత్ హైద్రాబాదు
ప్యారడైజ్ సికింద్రాబాదు.
కర్ణాటక ఫిల్మ్స్ లిమిటెడ్ విడుదల.
(Trupix)

25 వ మహత్తర వారం
నేటి నుండి నృత్యములు రంగులలో చూపబడును.
అంజలీ పిక్చర్స్ వారి సువర్ణసుందరి
(తెలుగు)
తారాగణం: అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, ఇ. వి. సరోజ, గుమ్మడి, , సి. యస్. ఆర్. కృష్ణ
రాజేశ్వర్ సికింద్రాబాదు
Trupix. చక్రియా రిలీజ్.



అహ్మద్ అండ్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్
హందర్ద్ దవాఖానా (ట్రస్టు)
తూర్పు బజార్, హైదరాబాదు.
ఫోన్ నెం:(5736)

2 వ మహత్తర వారము

జరసామ్ నెతో ఆవో ఖెలియే

మీ అభిమాన పాటను విని ఆనందించండి

ముక్తి ఫిలిమ్స్

'జనమ్ జనమ్ - కె- ఫేరే'

డా॥ నిరూపరాయ్, మన్‌హర్ దేశాయ్, బి. ఎమ్. వ్యాస్, క్రిష్ణకుమారి, సతీష్ వ్యాస్, మహీపాల్,

దర్శకత్వం:- మనూ దేశాయ్. సంగీతం:- ఎస్. ఎన్. త్రిపాఠి. లిరిక్స్:- భారత్ వ్యాస్.

ప్రభాత్ హైద్రాబాద్.

లక్ష్మి - వరంగల్. శారద—నాందేడ్,

(Trup) శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

మరియొక మహత్తర చిత్రము.

15-8-1957 తేదీ నుండి గొప్ప విడుదల.

నిత్య జీవితములో జరుగునట్టి అద్భుత ఘట్టములు గల ఉత్తమ సాంఘిక చిత్రము.

నూతనపంథాలో గల ఉత్తమకథానిక, కొత్తజీవితము, నూతన ఉద్దేశ్యముల చిత్రించిన

బి. ఆర్. ఫిలిమ్స్ వారి

* నయాదౌర్ *



తారాగణం:- దిలీప్‌కుమార్, వైజయంతిమాల, అజిత్, చాంద్ ఉస్మాని, నజీర్ హుస్సేన్, మన్‌మోహన్‌కిష్ణ, జాన్‌వకీల్, ప్రతిమాదేవి, దేశిఇరాని, రాధాకిష్ణ, లాచట్నీస్,

మీ అభిమాన హాస్యనట చక్రవర్తి జానీవాకర్.

దర్శకత్వం: బి. ఆర్. ఛోప్రా. సంగీతము: ఒ. పి. నాయర్.

లిరిక్స్ సహీద్ లుధియానా:

ఒకే పర్యాయము:

దిల్‌షాద్ హైద్రాబాదు, అజంతా సికింద్రాబాదు,

రెండుథియేటరులయందు 11 తేది ఆదివారము ఉ॥ 11 గం॥ నుండి 1 గం॥ వరకు హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.

15 తేది గురువారం నుండి 18 తేది ఆదివారం వరకు 4 ఆటలు: సా॥ 12-30, 3-30, 6-30, 9-30 గం॥

ఆలిండియా కార్పొరేషన్ రిలీజ్.

Trupix.

నేటి రాత్రి నేటి రాత్రి

అన్ని పేర్లు కులచేక్రిక్కిరిసి పోవుచున్నవి.

శర్వాణి పిక్చర్స్

* అక్కచెల్లెళ్లు *

(తెలుగు)

తారాగణం:- శ్రీరంజని- కృష్ణకుమారి- అమర్‌నాథ్- రమణారెడ్డి- హెలన్.

ప్యారమౌంట్ సికింద్రాబాదు. రహత్ హైద్రాబాదు

మార్కండేయ పరంగల్.

(Trupix) కర్నాటక్ ఫిలిమ్స్ రిలీజ్.

Edited Printed and Published by N. Narothan Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad.

గోలకొండగ్రంథాలయం

జాతీయ భారతి

రచన: శ్రీ పైడిపాటి సుబ్బరావు శాస్త్రి. 132 పేజీలు, వెల రెండున్నర రూపాయలు, ప్రతులకు రచయిత పేర మారు తీనగర్, విజయవాడకు వ్రాయాలి.

"జాతీయ భారతి" పేరుతో చక్కని గేయ సంపుటిని వెలువరించిన సుబ్బరామ శాస్త్రిగారు తెలుగు పాఠకలోకానికి సుపరిచితులు. ఈసంపుటిలో నేతాజీ, జాతిపిత, అమరజీవి, నెహ్రూ, పటేల్, తిలక్ మున్నగు మహావ్యక్తులపైన, పొదుపు, చేనేత, భూదానం, వనమహోత్సవం, సహకారం, జాతీయ ప్రణాళిక, నాగార్జునసాగరం మున్నగు ముఖ్యాంశాలపైన గోవా, కాశ్మీర్ లాటి నేటి సమస్యలపైన — ఇదిఅది అనకనే ప్రజలకు సంబంధించిన సమస్త విషయాలపైనా — సుబ్బరామ శాస్త్రిగారు, గేయాలను గుప్పించారు. ఇందులో చాల కాలంగా అనేక ప్రదేశాలలో వినబడుతున్న గీతాలు కొన్ని ఉన్నవి. అయితే ప్రతి గేయంలో మధుర గంభీరమైన సుబ్బరామశాస్త్రిగారి కవితాధార వ్యక్తమవుతుంది. అత్యంత సరళమైన భాషలో వ్రాయబడినా గేయాలు మిక్కిలి భావగర్భితంగా నున్నవి. కవి ఉద్వేగపూరితంగా వ్రాసిన గేయాలకు ఉదాహరణ:

హద్దు తప్పి నడుచు
హక్కు నీ కెక్కడిది?
యుద్ధాలు రెండైనా
బుద్ధి లేదేరా!
హిరోషిమానగర
ఘోరమ్ము కన్నావు
మారణాస్త్రముపైన
మనసు విడవేలా.

నిజమైన మనుషులు

రచన: శ్రీ చక్రవర్తి రంగస్వామి 100 పేజీలు వెల రూపాయి. ప్రతులకు సాధనా ప్రకాశన, బాగ్ లింగంపల్లి, హైద్రాబాద్ - 1.

సమాజంలోని విభిన్న వ్యక్తుల మనస్తత్వాలు, ధర్మాధర్మాలను చిత్రించే ఎనిమిది ఉత్తమ కథానికలు యిందు పొందుపరచబడినవి. కథాప్రయోజనమే గాక పాఠకుడిని చివరివరకూ చదివించేటట్టు చక్కని వర్ణనలుయిందు ఉన్నవి. ఆధారం, కామేశ్వరీభవనం, మామయ్య, నిజమైన మనుషులు మున్నగు ఈ కథలు ఒక ఆదర్శాన్నీ, నీతిని ప్రబోధిస్తూ సమాజంలోని కుళ్ళును, లోపాలోపాలను చక్కగా చిత్రిస్తున్నవి.

అనూరాధ

రచన: శ్రీ మహావాది వెంకటరత్నము, శ్రీమతి గౌతమ ఆత్రేయ. ప్రచురణ: ప్రభు అండ్ కో, గుంటూరు 46 పేజీలు వెల 0-10-0 అద్భుతసన్నివేశములతో కూడిన ఈ కల్పిత కథ పిల్లలకు కూడ అర్థమయ్యే సులభశైలిలో వ్రాయబడింది.

జి. సి. షీట్ల సప్లయి

హైద్రాబాద్, ఆగస్టు 11

జి. సి. షీట్లు 8-10 అ పొడవు—24 గేజ్ మిగులుగా ఉన్నాయనీ, అవి కొనదలచినవారికి సప్లయి చేయబడగలవనీ కంట్రోల్డు వస్తువుల డైరెక్టరు ప్రకటిస్తున్నారు.

ఈ జి. సి. షీట్ల సప్లయి పరిస్థితి చాలా సులువుగా ఉంది. వినియోగదారులు వీటికి ఎక్కువధరలను చెల్లించనవసరం లేదు. కొనదలచుకొన్నవారు కంట్రోల్డు వస్తువుల డైరెక్టరు కార్యాలయానికి వ్రాయవచ్చును. ఆసందర్భములో మునిసిపలులైసెన్సు, సర్టిఫికెటు అంచనాలు, ప్లాను మున్నగు సందర్భోచితమైన వివరాలు కూడా తెలియచేయబడాలి.

హైద్రాబాద్ స్టేట్ సైక్లిస్టు అసోసియేషన్

జనరల్ కౌన్సిల్ ఆగస్టు 15 వ తేదీ ఉదయం 11-30 గంటలకు సమావేశమై సంస్థను ఆంధ్ర ప్రదేశ్ సైక్లిస్టు అసోసియేషన్‌గామార్చుటకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని ధృవీకరిస్తుంది.

వరంగల్ జిల్లాలో పునాస, ఆబి పంటలు

వర్షాలులేక రైతుల ఆందోళన

(స్వ. వి.)

వరంగల్లు; ఆగస్టు 11

వరంగల్లు జిల్లాలో పునాస పంటలకు తెగుళ్లు తాకి పంటలు చెడిపోయినట్లు జిల్లా పలు ప్రాంతాలనుండి చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. పునాస పంటలో, పెసర వేరుశనగ పైరులకు చీడ పురుగు తాకినందువల్ల అవినాశనమైనవి. సజ్జ, మొక్కజొన్న, పునాస జొన్న పంటలు అంత బాగా లేవు.

ఇంతవరకు "మృగశిర" కార్తె పోయి రెండు మాసాల కాలమైనా, ఒక్క మంచి వర్షం కురియని కారణంగా తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా వరంగల్లు జిల్లాలో "ఆబి" కాస్తూ స్తబ్ధించి పోయింది. కొన్ని తాలూకా ప్రాంతాలలో "నాటు" కూడా పెట్టలేదు. గరు పెరిగిపోతున్నది కూడా. రైతులు వానకోసం. నీటికోసం తహ తహలాడుతున్నారు.

మొత్తంమీద ఈ సంవత్సరం పునాస, మరియు "ఆబివరి" పంటలు వరంగల్లు జిల్లాలో దెబ్బతిన్నట్లే భావించబడుతున్నది. ఇప్పటి అంచనాల ప్రకారం రూ. 1 8 8 వంతు పంట చేతికి రాగల అవకాశములున్నట్లు భావించబడుతున్నది. ముందు కూడా వర్షాలు లేనిచో "కరువు" ఈ సంవత్సరం తప్పక రాగలదని రైతులు భావించుతున్నారు.

నాటకం కళ: సినిమా పరిశ్రమ

తిలక్ మెమోరియల్ హాలులోని గోష్ఠిలో వివరణలు

హైద్రాబాదు, ఆగస్టు 11

రిహర్సల్ సెంటర్, హైద్రాబాదు ఆధ్వర్యాన ఇటీవల తిలక్ మెమోరియల్ హాలులో "తెలుగు నాటకరంగం" అనే విషయంపై జరిగిన 'గోష్ఠి సమావేశం'లో స్థానిక సంస్థల ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ అబ్బూరి రామకృష్ణారావు తెలుగు నాటక రంగాభివృద్ధికి అడ్డు వస్తున్న ముఖ్య సమస్యలను సోదాహరణంగా వివరించారు. పాశ్చాత్య దేశాలలోని నాటక చరిత్ర ఏ విధంగా వృద్ధి పొందిందీ, తదుపరి ఆ అభివృద్ధి సినిమా పరిశ్రమకు ఏలా ఉపకరించిందీ విశదపరుస్తూ, మనదేశంలో తోలుబొమ్మలు యక్షగానాల తర్వాత 'నాటక రంగం' మొలకలువేసే సమయంలోనే 'సినిమా రంగం' ఏ విధంగా 'నాటక కళ'పై దెబ్బ తీస్తున్నదీ వివరించారు. 'సినిమా ఒక పరిశ్రమ, నాటకం ఒక కళ' నాటకంలో ఉండవలసిన సాంఘిక సాంప్రదాయం సామాజికుల ఇష్టానుగుణ్యంగా రూపొందింపవలసిన నటనాసిద్ధి, రసోత్పత్తి, ప్రత్యక్ష ప్రామాణికమైన జీవ కళ, ఇవన్నీ సినిమాలలో మృగ్యమైనా, మాంత్రిక సంరంభ సంయుతమైన శిల్ప కవళికలతో సినిమా పరిశ్రమ నాటకరంగాభివృద్ధిని 'వెన్ను పోటు' పొడిచిందని పేర్కొన్నారు. ఇప్పటికి నాటకాలలో పాల్గొనేవారు కేవలం నాట్యకళనే వైపై శ్రద్ధకాక సినిమాలలో చేరాలనే ఆశయంతో ఉన్నారన్నారు.

'గోష్ఠి'ని ప్రారంభించవలసినదిగా శ్రీ అబ్బూరి వారిని కోరుతూ చెల్లా చెదరుగావున్న తెలుగు నాటక సంస్థల్ని ఒక చోటకు చేర్చి లక్ష్యసిద్ధి పోవాలంటే ఏలా చేస్తే బాగుంటుందో కూడా చర్చించవలసినదిగా శ్రీ ఎ. ఆర్. కృష్ణ అభ్యర్థించారు. సమావేశానికి థియేటర్ సెంటర్ అధ్యక్షులు శ్రీ డా॥ ఎం. చెన్నారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

పద్మశ్రీ స్థానం నరసింహారావు నాట్య కళ విశిష్టతను పేర్కొంటూ, నాట్య కళ అభ్యాసానికి విద్యాలయం చాలా అవసరం అన్నారు. శ్రీ నటరాజ రామకృష్ణ, యం. ఆనందం, రామాచారి, ఆనందమూర్తి గారలు కూడా చర్చలో పాల్గొన్నారు.

హనుమకొండ ఆర్య సమాజము

హనుమకొండ, ఆగస్టు 11

ఇటీవల హనుమకొండ ఆర్యసమాజము ఆధ్వర్యమున స్థానిక శివాలయములో వి.యస్.గుప్తా ప్రధాన్ గారి అధ్యక్షతలో శ్రీమాన్ పండిత నరదేవ్ స్నేహిగారు ప్రసంగించిరి. తదనంతరము శ్రీమాన్ పండితరుద్రదేవ్ గారు వారిగంభీరోపన్యాసముతో గ్రామీణ భాషయందు శ్రోతలకు లోధపడునట్లు మనదేశములో రాబడినస్వాతంత్ర్యమును నిర్వర్తించుకొనుటకు మన సంస్కృతిని అభివృద్ధిచేసుకొనుట మరియు కులమత కక్షలపల్ల మన దేశములో జరువబడు మార్గములను ఖండించుచు, వర్ణ భేదములేక సంఘీభావముతో సమాజోన్నతికి ప్రతి పౌరుడు పాటుపడవలయునని బోధించిరి. ప్రధాన్ గారి ధన్యవాదములతో రెండు దినముల కార్యక్రమం విజయవంతముగా శాంతి పాఠముతో సమాప్తం గావించబడినది.

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సేవకసమాజం

రాష్ట్రపతితో కార్యకర్తల పరిచయ సమావేశం

హైద్రాబాద్, ఆగస్టు 11

ఆగస్టు 4 వ తేదీ ఉదయం 10 గంటలకు బొల్లారంలోని రాష్ట్రపతి భవనములో ఆంధ్రప్రదేశ్ సర్వోదయసేవక సమాజం డా॥ రాజేంద్రబాబుగారితో ఇష్టాగోష్ఠి జరిపింది. సభకు నిర్మాణ కార్యరంగంలోపనిచేసే ప్రముఖ కార్యకర్తలు శ్రీ రామకృష్ణధూత్ జీ, లోవన్ దాస్ జీ, ఉమ్మెత్తల కేశవరావు ప్రభాకర్ జీ, యర్నేని సుబ్రహ్మణ్యం మొదలైనవారు హాజరయ్యారు. మౌన ప్రార్థన తరువాత సూత్రయజ్ఞం జేయబడింది. తదనంతరం ఆంధ్ర భూదాన నివేదకులు శ్రీ ప్రభాకర్ జీ డా. రాటేంద్రబాబుగారికి ప్రముఖ వ్యక్తులను గురించి పరిచయం కలుగజేశారు. ఈ సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణకార్యకర్తలనుఉద్దేశించిరాష్ట్రపతి ఇచ్చిన సందేశ సారాంశ మిది:-

"ఆంధ్ర ప్రాంతం మొదటినుంచి నిర్మాణ కార్యకలాపాలకు కేంద్రంగా వుంటూ వచ్చింది. ముప్పై సంవత్సరముల క్రితం మొదటిసారిగా ఖాదీ ఉద్యమం ప్రారంభమైనపుడు అన్నిటికంటే ముందు ఆంధ్ర ప్రాంతపు ఖాదీ దేశంలోని అన్యప్రాంతాలకువ్యాపించి ప్రజల ఆదరాభిమానాలను చూరగొనింది.

గతంలో ఆంధ్రప్రజలు అత్యంత ఉత్సాహంతో పనిచేసి దేశాభ్యుదయానికి ఎంతోతోడ్పడ్డారు. నేడుసర్వత్రా ప్రచారంలో వున్న భూదానోద్యమం ప్రథమంలో ఆంధ్ర ప్రదేశ్‌లోని ఈ ప్రాంతంలోనే ప్రారంభం కావడం ఈ దినం దేశంలో నలుమూలలా వ్యాపించి ప్రజలచే గౌరవప్రతిష్టలందుకొంటూ దేశానికి ఆశాజ్యోతిగాఅవతరిల్లగల అంధ్రులకు ప్రత్యేకత చేకూరుస్తున్నాయి.

మీరు ఇక్కడ కొనసాగిస్తున్న ఖాదీ కార్యమైతేనేమి, భూదానకార్యమైతేనేమి, ఇంకా మిగతా కార్యక్రమాలన్నీ పరంపరగా వారసత్వం క్రింద వస్తూవున్న విషయాలే. కనుక మీ ద్వారా ఈ కార్యక్రమాలు సఫలీకృతం కావడానికి ఎంతైనా ఆస్కారం కనబడుతుంది. ఇందుకుఅనుకూలంగా ఇక్కడి రాష్ట్రప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గాని సర్వవిధాల తగినసహాయంఅందజేయడానికికట్టుబడివున్నది. కాని ప్రజల్లో సర్వోదయ ప్రతిష్ఠాపన చేయవలసిన బాధ్యత ముఖ్యంగా కార్యకర్తలమీద ఆధారపడివుంది. కనుక కార్యకర్తలు లక్ష్యసిద్ధికి తగిన సాహసముతోపాటు అచంచల విశ్వాసము, తదేక దీక్ష కలిగి వుండాలి. ఈ మార్గంలో అనేక నష్టకష్టాలను ఎదుర్కోవలసి వస్తుంది. కార్యకర్త వాటికి భయపడక ద్విగుణీకృత ఉత్సాహంతో ఎదుర్కొంటూ మున్ముందు రానున్న కష్టాలు ఎలాంటివైనా ఎదుర్కొనగల శాహతు గలిగివుండాలి.

మరొక విషయం జ్ఞాపకముంచుకోవాలి, మనం చేసే కార్యము కొంతమందికి అంగీకార యోగ్యము కాకపోవచ్చును. అది వారి వ్యక్తిగత అభిప్రాయాన్నిబట్టి వుంటుంది. వారివారి దృక్పథాలకు అనుగుణంగా ఆయా మార్గాలలో దేశాభ్యుదయకరమైన ఉత్తమ ఫలితాలను సాధించవచ్చును.

మీరు చేసే కృషి సర్వవసానంగా రాబోయే ఫలితం పట్ల దురాశతగదు. ఫలితం ఎలాగూవస్తుంది. కానిఆశించిన ఫలితం పూర్తిగా లభించకపోవచ్చును. గాంధీగారుస్వాతంత్ర్యముకోసంఎంతో కృషి చేశారు. స్వాతంత్ర్యములభించిన తరువాత దేశాన్ని సర్వతోముఖంగా సంస్కరించాలనుకొన్నారు. కాని ఆయన కల పూర్తిగా నిజంకాలేకపోయింది. పూర్ణంగా ఫలితం దక్కకము ను పే పరమపదమందుకొన్నారు. అందుచేత మనం కూడా ఫలితంపట్ల దురాశ వదలుకొని లక్ష్యసిద్ధికిటపినంత కృషి కొనసాగించ వలెనని కోరుతున్నాను.

లేబర్ కోర్టులు

హైద్రాబాద్, ఆగస్టు 11

గుంటూరు, హైద్రాబాదులలోని లేబరు కోర్టుల అధికార ప్రాంత వివరాలు:-

హైద్రాబాదు లేబరుకోర్టు:- హైదరాబాదు, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్లు, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలు.

గుంటూరు లేబరు కోర్టు:- విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పు, పశ్చిమ గోదావరులు, కృష్ణా, గుంటూరు, కర్నూలుకడప, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు జిల్లాలు

డోర్నకల్ టౌనుకమిటీ

అధ్యక్ష ఉపాధ్యక్షుని ఎన్నిక

డోర్నకల్, 11-8-57

డోర్నకల్ పంచాయితీ కమిటీని టౌను కమిటీగా మార్చుతూ ప్రభుత్వం ఎన్నికలు గత సంవత్సరం జూన్ నెలలో జరిపించినది. తర్వాత ఆగస్టు నెలలో హైద్రాబాద్ జిల్లా మున్సిపాలిటీ చట్టం 1956 అమలులోకి వచ్చినది. పాతచట్టము ప్రకారము జరిగిన ఎన్నికలు కొత్త చట్ట ప్రకారం న్యాయసమ్మతమా కాదా? అను విషయం లోగా హైద్రాబాద్ ప్రభుత్వం యిప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లీగల్ డిపార్టుమెంటు వారికి వ్రాసినది. న్యాయసమ్మతమైతే అని జవాబు వచ్చిన తరువాత ప్రభుత్వం వరంగల్ జిల్లా కలెక్టరును అధ్యక్షుని ఎన్నిక జరిపించవలసినదిగా ఆదేశించినది. దాని ప్రకారముగా డిప్యూటీ కలెక్టరు మహబూబు అలీఖాన్‌గారి అధ్యక్షుని ఎన్నిక జరిపించవలసినది కోరినారు. సభ్యులకు 5-8-57 తేదీ ఉదయం 10 గంటలకు సమావేశము జరుగునని నోటీసులు యివ్వబడినవి. ఆ తేదీన 10 మంది అనగా మొత్తం సభ్యులు హాజరు అయినారు. ఎన్నిక రహస్య ఓటింగ్ పద్ధతిన జరిగినది. కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ గండి సత్యనారాయణ, శ్రీ సందులాల్ గార్లు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు. వారితోపోటి చేసిన అభ్యర్థులు ఓడిపోయినారు. శ్రీ డిప్యూటీ కలెక్టరుగారు సభ్యులను ఉద్దేశించి మాట్లాడినారు. ప్రజలు 10 జతల ఎడ్లబండినికట్టి కాంగ్రెసుపక్షాన గెలుపొందిన సభ్యులను ఊరేగించినారు. ఊరేగింపు ప్రశాంతముగా జరిగినది.

హరిజన దినోత్సవము

అస్పృశ్యతా నిర్మూలన ప్రచారము

నర్సారావుపేట, ఆగస్టు 11

భారత ప్రభుత్వము వారి అస్పృశ్యతా నిర్మూలన స్కీము ననుసరించి నర్సారావుపేట ఫిర్కా గ్రామములలో హరిజన నాయకులు—హరిజన ప్రచారకులు ప్రజాసేవక్ శ్రీ మంగళగిరి పరవస్తుదాసుగారు కొరసకూరు—పమిడిపర్రు—పెట్టూరివారిపాలెం—ఉప్పలపాడు — మునుమాక — అన్నవరం—ఇక్కుర్తి—అల్లూరి వారిపాలెం—లింగంగుంట్ల అగ్రహారం—నర్సారావుపేట—జొన్నలగడ్డ—కేసానపల్లి—బసికాపురం — యల్లమంద — గురవాయపాలెం— గోనెపూడి — ఇనప్పాలెం—ములకలూరు — అగ్రహారం — దొండపాడు మున్నగు గ్రామాదులలోగల హరిజనులు — హరజన క్రైస్తవులగల యిబ్బందులను స్వయముగ తెలిసికొని వారి యిబ్బందులను నివారించుటకు అవసరమగు చర్యల నిమిత్తం ప్రభుత్వమువారికి నివేదించుటకై ఇటీవల ఆంధ్రప్రదేశ్ పుణ్యక్షేత్రములలో అగ్రస్థానము వహించిన కోటప్పకొండ వద్ద హరిజన దినోత్సవము అఖండ వైభవోపేతముగ జరిగినది. ఈ హరిజన దినోత్సవమునకు నర్సారావుపేట డిప్యూటీ కలెక్టరు శ్రీ సి. పి. రెడ్డిగారు నర్సారావుపేట తాలూకా తహసీలుదారుగారు శ్రీ కె. వెంకటరెడ్డిగార్లు దయచేసి హరిజన దినోత్సవము యొక్క ప్రాముఖ్యమును గురించియు ప్రభుత్వమువారు హరిజనులకు-హరిజన క్రైస్తవులకు చేయుసహాయమును గురించియు— హరిజనులలోగల మాలమాదిగల విభేదమును తొలగించుకొని అగ్రజాతులతోపాటు సాంఘిక సమానత్వము పొందుటకు ప్రయత్నం చేయవలయుననియు పక్షమాంసభక్షణ పూర్తిగా విసర్జించవలయుననియు చెప్పిరి. తోళ్ళపారిశ్రామికులకు ప్రభుత్వమువారు యిచ్చు ఆప్పువిషయంలోను — చేనేతమగ్గముల రిజిస్ట్రేషను విషయంలోను — ఆహార ధాన్యముల చౌకడిపోలద్వారా అమ్మించు విషయములలో అవసరమగు సహాయము చేయగలనని వాగ్దానము చేసిరి.

అనంతరం సభ కరుదెంచిన వారందరితో గలిసి కొండక్రిందనున్న శివాలయములో హరిజనదేవాలయ ప్రవేశము గావించి, కొబ్బరి కాయలు కొట్టించి ప్రసాదమును అందరికి పంచిపెట్టిరి.

ధర్మపురిలో కలరావ్యాధి

రోజుకు 4, 5 గురి మరణం

ధర్మపురి, ఆగస్టు 11

10, 15 రోజులనుండి ధర్మపురి ప్రజలు కలరావ్యాధితో చాలా బాధపడుచున్నారు. దినమునకు 4, 5 ప్రాణనష్టములు కూడా జరుగుచున్నవి. ప్రభుత్వము ఇంతవరకు ఏ మాత్రమైన వ్యాధి నిరోధమునకు శ్రద్ధ తీసుకొనుటలేదు. ఇక్కడ ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ప్రబలి ఒక మాసము కావచ్చెను.

(ఒ. వి.)

నగరసోషలిస్టుపార్టి సర్వసభ్య సమావేశం 12 వ తేదీ సాయంత్రం 6 గంటలకు జరుగుతుంది.

జోగిపేటలో తోళ్ళపరిశ్రమ సహకార సంఘ స్థాపన

జోగిపేట, ఆగస్టు 11

ది. 8-8-57 నాడు జోగిపేట తోళ్ళ పారిశ్రామికులు సమావేశమయ్యి పరిశ్రమకు తగినంత పెట్టుబడి లేక ప్రతివారు ఇంతా అంతో వ్యక్తిగత వ్యవహార మొనర్చుటవల్ల కలుగు నష్ట కష్టముల ఆలోచించి ప్రభుత్వం వారు రెండవ పంచవర్ష ప్రణాళికలో కుటీర పరిశ్రమలకిచ్చిన సహాయం దృష్ట్యా సహకార సంఘావశ్యకతగుర్తించి పారిశ్రామికులందరు చర్చించి సహకార సంఘం స్థాపించి అభివృద్ధి పొందవలెనని గ్రహించి సంఘం రిజిస్ట్రేషన్ మొదలగు కార్యముల నిర్వహించుటలో ఇతోధిక సహాయం చేయుటకు శ్రీ బస్వమాణయ్య, యం. ఎల్. ఎ. గారిని అధ్యక్షులుగా ఎన్నుకొనిరి. శ్రీ మాణయ్యగారు -నేడు ప్రభుత్వం ఇచ్చుచున్న సహాయం సద్వినియోగం చేసుకొని బీదపారిశ్రామికులకు పని గల్పించి వారిని అభివృద్ధి తెచ్చుట అందరికి సమాన అధికారముండి ఒకరికొకరు సహాయపడుటే సహకారము యొక్క ముఖ్య ఉద్దేశ్యమనియు, కొన్నిస్థితులలో ప్రభుత్వ డబ్బును దుర్వినియోగం చేయుటకు కార్యకర్తలైనవారు దుష్ప్రయత్నాలు చేయుటకు సాహసము చేసినట్లవుతే అట్టి ప్రయత్నాలను సాగనివ్వకుండా జాగ్రత్త పడడం మీ అందరిపైన బాధ్యత వుంటుంది. అటువంటి వ్యక్తులకు సహకార సంస్థలలో స్థలమివ్వకూడదని ప్రభుత్వ మిస్తున్న కుటీర పరిశ్రమల సహాయంనుండి లాభపడవలెనని ఉద్బోధించిన తర్వాత ఈక్రింది కార్యవర్గము ఎన్నుకొనబడినది

ఉపాధ్యక్షులు శ్రీ అల్లకరీం సా॥ గారు, కార్యదర్శి శ్రీ తాహర్ హుసేన్ గారు, కోశాధిపతి శ్రీ అల్లకరీం సా॥ గారు, మరో ఏడుగురు సభ్యుల నెన్నుకొని సభ ముగించినారు.

పురపాలక సంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులకు సన్మానం

సికింద్రాబాద్, ఆగస్టు 11

ది. 8-8-1957 గురువారం రోజున సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాదు పెండ్ల బంగారు పర్తక సుఖము పక్షమున పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ అన్నం విశ్వనాథరావు బి. ఎ. ఎల్. ఎల్. బి. గారికి మరియు ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. నారాయణస్వామి బి. ఎ. ఎల్. ఎల్. బి. గారికి సన్మాన సభ శ్రీ రావుసాహెబు బూర్గుమహాదేవుగారి హాలు రాష్ట్రపతి రోడునందు ఏర్పరుచవైనది. సుమారు మూడు వందల యాభైమంది పై సన్మానమునకు హాజరైరి. శ్రీ మంత్రి కొండా వెంకటరంగారెడ్డి గారు, శ్రీ జె. వి. నరసింగరావుగారు మరియు వారు దేవ నాయకుగారలు కూడా హాజరైరి. శ్రీయుత బూర్గుజగదీశ్వరయ్యగారు పై సంఘము పక్షమున పురపాలక సంఘాధ్యక్షుని సన్మానించుచు ఉపన్యసించిరి. శ్రీ పుష్ప నారాయణగారు హాజరైన సభ్యులందరికి ధన్యవాదాలు అర్పిస్తూ సభను ముగించిరి.

బి. ఎస్. ఎస్. కమ్యూనిటీ సెంటరు

హైద్రాబాదు, ఆగస్టు 11

బేగంబజారులో ముస్లింజంగ్ బ్రిడ్జికి సమీపంలోవున్న భారత సేవక్ సమాజ్ సేవా కేంద్రాన్ని 12-8-57 సోమవారం పుదయం 8 గంటలకువిద్యామంత్రి శ్రీ ఎస్. బి. సి. పట్టాభి రామారావు దర్శిస్తారు. అక్కడి పిల్లల గ్రంథాలయానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తారు

లిలక్ వర్ధంత్యుత్సవం

పామర్రు, ఆగస్టు 11

శ్రీ భారతీ సమితి ఆధ్వర్యమున ఆగస్టు 1 వ తారీఖున లోకమాన్య బాల గంగాధర తిలక్ వర్ధంత్యుత్సవం జరిగింది. సభకు శ్రీ తుర్లపాటి తిరుమలరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ యుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు టి. వీరాంజనేయులు గార్లు శ్రీ తిలక్ గావించిన దేశ సేవను గురించి యుగ్గడించారు.

శ్రీ భారతీ సమితి ఆధ్వర్యమున ఆగస్టు 5వ తేది సాయంత్రం శ్రీ దేవదాసు గాంధి స్మారక సభ జరిగింది. సభకు శ్రీ టి. వీరాంజనేయులు గారు అధ్యక్షత వహించారు. శ్రీ దేవదాసు గాంధి జీవిత విశేషములను గురించి శ్రీ యుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు, తుర్లపాటి తిరుమల రావు గార్లు మాటలాడి తమ సంతాపమును వెల్లడించారు. వారి ఆత్మశాంతికొరకు సభ్యులెల్లరు లేచినిలబడి ప్రార్థనలు చేశారు.

1957 నవంబర్‌లో హైద్రాబాద్ నగరమందు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ పరీక్షలు జరుగగలవు.

భూదానముల పంపకము

సూర్యాపేట తాలూకాలో

హైద్రాబాద్, 11-8-57

నల్లగొండ జిల్లా సూర్యాపేట తాలూకా తిరుమలగిరి, తోండమాలిపురం, వెలిచాల, పస్తాల మొదలగు గ్రామాలలో సుమారు (20) కుటుంబములకు భూదాన యజ్ఞములో లభించిన భూములు గతవారంలో పంచబడ్డవి. పస్తాల గ్రామములో శ్రీ పసునూరు రాంరావు, శేషగిరిరావు గారలు యిచ్చిన (4) ఎకరముల చెరువుక్రింది మాగాణి భూమిని ఆ గ్రామంవారు అర ఎకరము కన్న ఎక్కువ యివ్వవద్దని ఎనిమిది కుటుంబములవారు తీసుకొనిరి. అవుడే సేద్యం అరంభించినారు. జాజిరెడ్డి గూడెం, తిమ్మాపురం, వర్ధమానుకోట మొదలగు గ్రామాలలో భూముల పంపకముకు శ్రీ గామోజిమాణిక్యరావుగారు తిరుగుచున్నారు. ఇంతవరకు నల్లగొండ జిల్లాలో 12 వేల యకరముల భూదానపు భూమి పంచబడ్డది, రెండు గ్రామదానాలు రంగాపురం, సురికిశాల ఈజిల్లాలోనే వున్నవి. ఆ గ్రామాలలో గ్రామోద్యోగపు పనులు చేయించుటకు ఖాది కమీషన్ బొంబాయివారు వ్రాసినారు. సాధన దారము ద్వారా వ్యవసాయమునకు బావులు తీయించే ప్రయత్నం చేయబడుచున్నది.

1926 ఇండియన్ ట్రేడ్ యూనియన్ చట్టం క్రింద హైద్రాబాదు మోటారు రవాణా హమాలీల్ యూనియన్‌గారిజిస్టరైంది. శ్రీ సయ్యద్ కురిషీద్ హసన్ దాని అధ్యక్షుడు, శ్రీ పోచయ్య కార్యదర్శి.

ప్రకటన

గోరంటల రాజమౌళి, సత్యనారాయణ అనువారు ఇద్దరు అన్నదమ్ములు. వారు కాలముచేసి నేటికి చాలాకాలమైనది. నేను (రాజమౌళి భార్యను) సత్యనారాయణ గారి భార్య ఈశ్వరమ్మయు తోడి కోడండ్రము. మాది సమష్టి కుటుంబము - నేను ప్రభుత్వపు టుద్యోగముచేయుచున్న కారణాన వేరే గ్రామములో ఉండుటవలన నేను క్రిందట్లభించిన ఫెస్తులో యున్న జాయిదారుల నన్నింటిని నేను లేని సమయమును పురస్కరించుకొని ఏవిధమైన అధికారాలు హక్కులులేని చుట్టా ఈశ్వరమ్మను మోసగించి హస్తగతంచేసుకొని యున్న మా ఇల్లు నెం. (6/568 & 6/569,) ఇతర ఆస్తిపాస్తులుకాజేసే ప్రయత్నములోఉన్నారు. ఎవరైన ఆమెతో బలవంతముగా గాని ఇష్టపూర్తిగా గాని ఏదైన పత్రము వ్రాయించుకొన్నచో చెల్లనేరదు. చట్టముననుసరించి అయ్యేఖర్చులకు ఖర్చులకు వ్రాసి యిచ్చిన ఈశ్వరమ్మ వ్రాయించుకొన్న వ్యక్తులు బాధ్యులు. కావున ఈ విషయము ప్రజలకు ఇందు మూలముగా తెలియపరచడమైనది.

ఇట్లు

గోరంటల మానుకోట

-:అధ్యాపిక:-

మాధ్యమిక బాలిక పాఠశాల

మహబూబాబాదు, తాలూకా,

వరంగల్ జిల్లా.